

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 27, ఆగస్టు 2026 — 16 పేజీలు





అదమరిస్తే అంతే..!



- ఈ ప్రమాదాలకు, మృతులకు కారకులెవరు
- ప్రతిరోజు వాహనదారులకు ప్రమాదాలు
- తీవ్ర ప్రమాదాలతో అనేకమంది మృత్యువాత
- పట్టించుకోని అధికారులు
- వాహనాలకు పన్ను కడుతున్న రోడ్లు బాగు చేయని వైనం
- ప్రమాదాలు జరిగిన మృతి చెందిన పట్టించుకోని అధికారులు
- రోడ్డు టాక్సు ఎందుకు కట్టాలే బాధితులు ఆగ్రహం
- ఎప్పటికప్పుడు గుంతలు పూరించాలని బాధితుల ఆవేదన

2 లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రోడ్లకు ఇరువైపులా అనేక గుంతలు పడి ప్రతిరోజు వాహనదారులకు ప్రమాదాలు జరిగి అంగవైకల్యం చెందడం, పలువురు మృతి చెందుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు మాత్రం నమ్మకమేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో రోడ్లపై ఇరువైపులా గుంతలు ఎక్కువగా ఉండడం ద్విచక్ర వాహనదారులు, సైకిల్ పై వెళ్లే వ్యక్తులు ప్రమాదవశాత్తు గుంతలలో పడడం ఆస్పత్రుల పాలై లక్షలలో వైద్యం ఖర్చు పెట్టుకుని కొందరికి నయం కాగా, మరికొందరు అంగవైకల్యం చెందుతూ, మరి కొందరు మృతి చెందుతున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురిలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. కాగా పట్టణ మండల గ్రామాలలో రోడ్లు అభివృద్ధి నిమిత్తం తార్ రోడ్లు సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. నాణ్యత లోపాలతో వేస్తున్నారు ఏమో కానీ వేసిన కొద్ది నెలలకే ఆ రోడ్లు చెడిపోవడం, గుంతలు పడడం ఆ గుంతలను పూడ్చక అలాగే ఉండడంతో తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయి.

అనంతలోకాలకే...

వాటా ముట్టాల్సిందే..!

- వెళ్లివిరుస్తున్న హాస్పిటల్ మార్కెటింగ్
- ఓపి నుంచి ఆపరేషన్ దాకా కమిషన్‌లే
- మధ్యవర్తులుగా ఆర్ఎంపీ, పిఎంపీలు
- మాస్ దందాగా ఆసుపత్రి వ్యాపారం
- అంబులెన్స్ యజమానుల రెఫరెన్స్
- పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్యశాధికారి



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: వైద్యం అనేది సేవ రంగంలో భాగం. అనారోగ్యం వచ్చిందంటే ఎంతటి వ్యక్తి అయినా వైద్యుడిని సంప్రదించాల్సిందే. ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడే వైద్యుడిని ప్రాణదాతగా చూస్తారు ప్రజలు. పూర్వం వైద్య వృత్తి అనేది ఎలాంటి లాభం ఆశించ కుండా చేసే సేవ లాగా వైద్యులతో పాటు ప్రజలు కూడా భావించేవారు. కాలానుగుణంగా వైద్యం కూడా కార్పొరేటీకరించబడింది. వైద్యులు, పెట్టుబడిదారులు కలిసి హంగులు ఆర్భాటాలతో ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నారు. అనారోగ్యంతో లేదా ప్రమాదాల బారినపడి హాస్పిటల్ లో చేరిన వారి దగ్గర నుండి యాజమాన్యాలు విపరీతమైన ఫీజులు వసూలు చేస్తున్నాయి.



2లో

2లో



బిజెపికి చిత్తశుద్ధి లేదు..

- మీ పాలనలో ఎక్కడైన ఫీజు రియంబర్స్‌మెంట్ ఇస్తున్నారా..?
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం..
- పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..
- రూపురేఖలు మారుస్తాం..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీకి ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి లేదని, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడైన ఫీజు రియంబర్స్‌మెంట్ ఇస్తున్నారా..? బిజెపి, బిఆర్ఎస్ పది సంవత్సరాలు కలిసి తిరిగి పాత బకాయిలు పక్కనపెడితే యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పాత బకాయిలు చెల్లిస్తూ.. కొత్త బకాయిలు అడ్వాన్స్‌డ్‌గా చెల్లించేందుకు భవిష్యత్ పాలసీ తీసుకుని ముందుకు సాగుతున్నాం. అలాంటిది బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు ఉనికి లేకుండ పోవడంతో ఢిల్లీలో కొట్లాడవల్సింది పోయి, రాష్ట్రంలో ఉనికి కోసం దీక్షలు చేయడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.

ప్రేమ, దయ, కరుణ, సోదరభావమే
ప్రవక్త మహమ్మద్ బోధనలు



16లో

- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా , పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.. సీపీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే పవిత్రమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని తెలిపారు. ఆయన అందించిన సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొందుతూ పరస్పర సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు.

అదమరిస్తే అనంతలోకాలకు

మొదటిపేజీ తరువాయి

అవసరం నిమిత్తం పలువురు పట్టణాలకు గ్రామాలకు పనుల మీద , శుభకార్యాలకు వెళ్లడానికి ద్విచక్ర వాహనాలు సైకిళ్లు పై వెళుతుండగా మార్గమధ్యంలో గుంతలు అనేకంగా ఉన్నాయి. జగిత్యాల నుండి గొల్లపెల్లి ధర్మారం వెళ్లే మార్గమధ్యలో తిమ్మాపూర్ వద్ద బండారి గార్డెన్ వద్ద శంకరరావుపేట మూలమలుపు వద్ద శ్రీరాముల పల్లె ప్రాంతం నుండి ధర్మారం వరకు అనేక గుంతలు ఉన్నాయి. అంతేకాకుండా ధర్మపురి వెళ్లే రోడ్డు, కోరుట్ల, మెట్పల్లి , రాయికల్ అలాగే, కరీంనగర్ వెళ్లే రోడ్డు పలు ప్రాంతాలతో పాటు జగిత్యాల పట్టణంలో బైపాస్ రోడ్డు ఇలా అనేక ప్రాంతాలలో గుంతలు పడి నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనాసం, ద్విచక్ర వాహనాల పై ,సైకిల్ పై వెళ్లే వ్యక్తులు రాత్రి సమయంలో గుంతలు కనిపించకపోవడం తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే మధ్య వయసు ఉన్నవారు, కంటి అద్దాలు పెట్టుకున్న వారు ద్విచక్ర వాహనాలు,, సైకిల్ పై వెళ్లేటప్పుడు ఆ గుంతలు సక్రమంగా కనిపించకపోవడం, ఇ ద్విచక్ర వాహనాలపై భార్యాభర్తలు వెళ్ళడం, వృద్ధులు లాంటి వారు వెళ్తుండగా, స్కూటీ లాంటి వాహనాలు అయితే టైర్లు చిన్నగా ఉండడం చేత గుంతల లో పడి అక్కడే తీవ్ర గాయాలు కావడం చికిత్సల నిమిత్తం జగిత్యాల కరీంనగర్ హైదరాబాద్ ప్రాంతాలలో చికిత్సలు చేసుకొని లక్షలు లో ఆర్థికంగా నష్టపోవడంతో పాటు కొందరు అంగవైకల్యం చెందడం, మరి కొందరు మృతి చెందడం జరుగుతున్నాయి, రాత్రి సమయాలయితే రోడ్డుపై ఉన్న గుంతలు కనిపించకపోవడం తో పలువురు ప్రమాదాల బారిన పడి మృతి చెందుతున్నారు అంతేకాకుండా ఈ నెల 13న గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఎల్లాల జలపతి రెడ్డి అవసర నిమిత్తం తన ద్విచక్ర వాహనం స్కూటీపై జగిత్యాలకు వస్తుండగా జగిత్యాల నల్లగుట్ట దాటిన తర్వాత బండారి గార్డెన్ సమీపంలో రోడ్డుపై ఉన్న గుంత లో ప్రమాద వసత్తు పడి తీవ్ర గాయాలు అయినాయి .అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు గుర్తించి అంబులెన్స్ ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించగా తీవ్ర గా యలు కావడంతో ఉత్తమ వైద్య నిమిత్తం కరీంనగర్ అటు నుండి హైదరాబాదు తరలించారు . వారం రోజులు చికిత్స చేసిన ఫలితం లేకపోవడంతో ఈనెల 21 న మృతి చెందాడు, ఇలా అనేకమంది రోడ్లపై ఉన్న గుంతల కారణంగా ప్రమాదాల గురి కావడం మృతి చెందడం అంగవైకల్యం చెందడంతో పాటు ఫ్యామిలీతో పోయినప్పుడు చిన్నపిల్లలు మహిళలు తీవ్రంగాయాలు కావడం అంగవైకల్యం చెందడం మృతిచెందం లాంటి ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి. ఇలా అనేక సంఘటనలు ప్రతిరోజు జరుగుతున్నాయని ఆయా ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలకు గురైన కుటుంబ సభ్యులు బోరుణ విలపిస్తున్నారు. జిల్లాలో రోడ్లపై గుంతలు వడ్ల రోడ్లను ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకాపోవడం తోపాటు ఎన్నిసార్లు విన్న మించినప్పటికీ మరమ్మతులు చేయడం లేదని ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వాహనాలు తీసుకున్నప్పుడు పన్నులు కడుతున్నామని ఒక సంవత్సరం పూర్తయిన వెంటనే మళ్ళీ పన్నులు కడుతున్నామని అయినా ఈ రోడ్లు బాగు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని బాధిత కుటుంబాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతల కారణంగా ప్రమాదాలు జరగడం అంగవైకల్యం చెందడం మృతి చెందడంతో ఇంటిపెద్దను కోల్పోవలసి వస్తుందని కుటుంబాలు రోడ్డుపైన పడుతున్నాయని ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఎక్కడ గుంతలు పడితే అక్కడే వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని పేర్కొంటున్నారు. రోడ్డు రవాణా సంస్థ వారు వాహనాలు ఆపడం పన్నులు విధించడం తప్ప రోడ్డు ఎందుకు బాగు చేయడం లేదని వీరే కాకుండా, రవాణా శాఖ, పోలీస్ శాఖ వారు వాహనాలు ఆపడం ఫైన్ వేయడం తప్ప ఈ రోడ్లు పై గుంతలు ఎక్కువగా ఉన్నాయని ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని మృత్యువాత పడుతున్నారని, సంబంధిత శాఖలకు ప్రభుత్వానికి ఎందుకు విన్నవించడం లేదని బాధిత కుటుంబాల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనాలపై పన్నులు వేయడం వాహనదారులను ఇబ్బంది పెట్టడం తప్ప ప్రమాదాల గురించి పట్టించుకున్న నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైనా సంబంధిత రోడ్డు భవనాల శాఖ అధికారులు గానీ రోడ్డు రవాణా సంస్థ అధికారులు గాని ఇతర శాఖల అధికారులు గాని వెంటనే స్పందించి రోడ్డుపై ఎక్కడ గుంతలు పడిన 24 గంటలలో గుంతలు పూడ్చి వేయాలని, రోడ్డుపై ఎక్కడ గుంతలు పడితే అక్కడ వెంటనే పూడ్చివేసేలా సంబంధిత శాఖ వారు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాలని, వాహనదారుల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు. గుంతలే పడాలి రోడ్డు పూర్తిగా చెడిపోయిన తర్వాతే టెండర్ వేయాలి టెండర్ వేసిన తర్వాత రోడ్డు బాగు చేయాలంటే అనేక ప్రమాదాలు జరగడంతో పాటు మృత్యువాతలు పడడం ఆ తర్వాత రోడ్డు బాగు చేయడం ఎంతవరకు సమంజసం అని బాధిత కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఏమైనా అడ్డం వస్తే ప్రత్యేక చొరవ తీసుకొని ఉన్నతాధికారుల ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవోతోని అనుమతులు తీసుకొని రోడ్డుపై ఉండే గుంతలు పూడిచివేయాలని వాహనదారుల ప్రాణాలు కాపాడడంతో పాటు కుటుంబాలను రోడ్డుపై పడకుండా చూసే అవకాశాలు ఎంతగానో ఉంటాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లాలో రోడ్లపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చివేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ప్రత్యేక నిధులు కేటాయించి వెంటనే గుంతలు పూడ్చాలి... వేముల విక్రం రెడ్డి రైతు రాష్ట్ర నాయకులు ధర్మపురి మండలం



ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లపై గుంతలు పడ్డ వెంటనే పూడ్చివేయాలని, ఈ రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు సైకిల్ పై వెళ్లే వ్యక్తులు ప్రమాదవశాత్తు గుంతలలో పడి తీవ్ర గాయాలు కావడం ఇంక వైకల్యం చెందడం మృత్యువాత పడడం జరుగుతుందని అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నిర్లక్ష్యం చేయకుండా ప్రజల పాలిట శాపం కాకుండా మున్సిపల్ పంచాయతీరాజ్ రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే స్పందించే గుంతలు పడ్డ రోడ్లను వెంటనే పూడ్చి చేయాలని కోరుతున్నాను.

ఆర్ అండ్ బి అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేయాలి

ఓరుగంటి భార్గవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి



జగిత్యాల జిల్లా కేంద్రం నుండి ధర్మారం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు దుస్థితి బాగాలేదని ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని గుంతలతో మరి అధ్వానంగా ఉన్నది వెంటనే స్పందించి గుంతలమయమైన ఆర్ అండ్ బి రోడ్డు పై ఉన్న గుంతలు తక్షణమే పుడుచాలని, వాహనదారుల వద్ద రోడ్ టాక్స్ లు కొడుతున్నారని, రోడ్డు సౌకర్యాలు కూడా కల్పించాలని ప్రజల యొక్క ప్రాణాలను కాపాడగలరని కోరుతున్నాను



బిజెపికి చిత్తశుద్ధి లేదు..

మీ పాలనలో ఎక్కడైన ఫీజు రియంబర్స్ మెంట్ ఇస్తున్నారా..?

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం..

పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..

రూపురేఖలు మారుస్తాం..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీకి ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి లేదని, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడైన ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తున్నారా..? బిజెపి, బిఆర్ఎస్ పది సంవత్సరాలు కలిసి తిరిగి పాత బకాయిలు పక్కనపెడితే యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పాత బకాయిలు చెల్లిస్తూ.. కొత్త బకాయిలు అడ్వాన్స్ డ్గా చెల్లించేందుకు భవిష్యత్ పాలసీ తీసుకుని ముందుకు సాగుతున్నాం. అలాంటిది బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు ఉనికి లేకుండ పోవడంతో ఢిల్లీలో కొట్లాడవల్సి ంది పోయి, రాష్ట్రంలో ఉనికి కోసం దీక్షలు చేయడం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలం పల్లె పల్లెకు పొన్నం అన్న.. పల్లె పల్లెలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వాయిపేట, పేరకపల్లి, గొల్లగూడెం, ఆకునూర్, వెంకటేశ్వర్లపల్లి, ఘనపూర్ గ్రామాలలో సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులలో పథకాల అమలులో ఎక్కడ వెనుకడుగు వేయడంలేదని, పల్లెల సమగ్ర అబివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇమేజ్ రోజు రోజుకు ప్రజల్లో పెరిగి పోతుండడంతో జీర్ణించుకోలేని బిజెపి నేతలు వాళ్ల ఉనికి కోసం ప్రజలను తప్పుదారి పట్టించేందుకు బిజెపి అధ్యక్షులు రాంచందర్రావు, వారి పార్టీకి చెందిన మంత్రులు ఆయనను ఖాతరు చేయకపోవడంతో ఉనికిని కాపాడడం కోసం దీక్షలు చేస్తున్నారని మరోమారు ఆయన ఎద్దెవ చేసారు. ఇప్పటికైన బిజెపి నేతలు ఢిల్లీలో కొట్లాడి రాష్ట్రానికి నిధులు తెచ్చి ప్రజల అభివృద్ధికి పాటుపడాలని మంత్రి పొన్నం హితబోద చేసారు. మంత్రి పొన్నం మండలంలో సుడిగాలిలా తిరుగుతూ ఆయా గ్రామాలలో అర్హులైన లబ్దిదారులకు స్వార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసారు. 283మంది రైతులకు 92.83 లక్షల రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో ఇద్దరు రైతులకు రైతుభీమా పథకం కింద 10లక్షల రూపాయలు అందజేసినట్లు మంత్రి వెల్లడించారు. గ్రామాలలో కొత్తగా 34 రేషన్ కార్డులు పంపిణీ చేసారు. 61 మంది అర్హులైన పేదలకు పెన్షన్లు అందించారు. 307 రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందని, 56 కళ్యాణలక్ష్మి చెక్కులు లబ్దిదారులకు అందజేసారు. 21మంది రైతులకు సన్నవడ్ల బోనస్ చెక్కులు, 4లక్షల 78వేల చెక్కులను అందజేసారు.

సమస్యల పరిష్కారానికి కృషి....

మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించిన గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, సానుకూలంగా స్పందించిన పొన్నం ప్రభాకర్ సమస్యల పరిష్కారానికి తక్షణంగా కృషి చేసి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయా గ్రామాల సర్పంచులకు మంత్రి హామీ ఇచ్చారు. కొన్ని గ్రామాలలో సాగునీటి, తాగునీటి సమస్యలతో పాటు కాల్వలు, సీసిరోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, పంచాయితీ భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ నెల 31వ తేది వరకు పెన్షన్ల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గ్రామాలలో జరుగుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, ఒకరు ఒక మొక్క నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ డిటిసి రవీందర్, హుజురాబాద్ ఆర్డివో జలకుమారి, డిపివో మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్, తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్గౌడ్, ఎంపిడివో యాదగిరిలతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, మండలంలోని పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాటా ముట్టాల్సిందే!

వెల్లివిరుస్తున్న హాస్పిటల్ మార్కెటింగ్

వైద్య వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు హాస్పిటల్ యాజమాన్యాలు హాస్పిటల్ మార్కెటింగ్ ను ప్రారంభించాయి. ఒక కంపెనీ వారు తయారు చేసిన వస్తువులను అమ్ముకునేందుకు, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు, మార్కెటింగ్ విధానాన్ని అనుసరిస్తున్నట్లే, హాస్పిటల్ మేనేజ్మెంట్ కూడా హాస్పిటల్ మార్కెటింగ్ ను విస్తరింపజేస్తున్నారు. హాస్పిటల్ మార్కెటింగ్ ద్వారా వైద్య వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెల్లివిరుస్తోంది.

ఓపి నుంచి ఆపరేషన్ దాకా కమిషన్లే

హాస్పిటల్ మార్కెటింగ్ ద్వారా కమిషన్ల దందా రోజురోజుకు పెరిగిపోతోంది. ఒక పేషెంట్ ని ఆసుపత్రికి పంపించేందుకు రెఫర్ చేసే వ్యక్తికి, ఆ పేషెంట్ హాస్పిటల్ కు చెల్లించే అవుట్ పేషంట్ ఫీజు నుంచి మొదలుకొని, ఆపరేషన్ ల వరకు చెల్లించే ఫీజులో ఖచ్చితంగా కమిషన్ వెళుతుంది. రక్త, మూత్ర పరీక్షలు, ఎక్స్రే, స్కానింగ్ వంటి వాటిలో కూడా మధ్యవర్తుల వాటా ఉంటుంది. అవసరం ఉన్నా లేకున్నా అన్ని పరీక్షలు చేయించడం, అందులో నుంచి వాటాలు పంపించడం హాస్పిటల్ యాజమాన్యానికి పరిపాటిగా మారింది.

మధ్యవర్తులుగా ఆర్ఎంపీ, పిఎంపీలు

గ్రామీణ స్థాయిలో ప్రథమ చికిత్స అందించేందుకు, పట్టణ స్థాయిలో ప్రతి గల్లీకి ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ లు, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ లు విస్తరించి ఉన్నారు. ఆరోగ్యానికి సంబంధించిన ఏదైనా ఇబ్బంది తలెత్తగానే ప్రజల వైద్యం కోసం దగ్గరలో ఉన్నటువంటి ఆర్ఎంపీ లేదా పీఎంపీని సంప్రదిస్తారు. ఇదే అదునుగా చేసుకున్న వీరు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోమని సలహా ఇస్తారు. మరికొన్ని సందర్భాలలో భయపెట్టి మరి ప్రైవేట్ హాస్పిటల్ కి పంపిస్తారు. ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యానికి పేషంట్ కి మధ్యవర్తులుగా వ్యవహరించి తతంగం నడిపిస్తారు. పేషంట్ వైద్యం పూర్తి చేసుకొని హాస్పిటల్ కి ఫీజు కట్టిన అనంతరం, మధ్యవర్తిగా వ్యవహరించిన వారికి పేషంట్ చెల్లించిన ఫీజులో 25 నుంచి 50 శాతం వరకు వాటా అందుతుంది.

మాస్ దందాగా ఆసుపత్రి వ్యాపారం

ఆసుపత్రి వ్యాపారం రహస్యంగా నడుస్తుంది అనుకోవడం పొరపాటే. ఇదంతా ఓపెన్ మార్కెట్ లో జరిగే వ్యవహారమే. కేవలం ఆర్ఎంపి, పిఎంపీలు మాత్రమే కాదు ఏ వ్యక్తి పేషెంట్ ను రెఫర్ చేసినా వారికి ఆసుపత్రి యాజమాన్యం నుంచి కమిషన్ అందుతుంది. ఓపెన్ మార్కెట్ లో మాస్ దందాగా ఆసుపత్రి వ్యాపారం స్థిరపడి ఉంది.

అంబులెన్స్ యజమానుల రిఫరెన్స్

అనారోగ్య పరిస్థితులలో లేదా ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసరంగా పేషెంట్ ని ఆసుపత్రులకు చేర్చేందుకు అంబులెన్స్ ల సహాయం తీసుకుంటారు. అత్యవసర పరిస్థితిలలో పేషంట్ యొక్క కుటుంబ సభ్యులు అయోమయంలో, టెన్షన్ లో ఉండడం సాధారణమే. అదే అదునుగా భావించే అంబులెన్స్ నిర్వాహకులు వారికి కమిషన్ వచ్చే ఆసుపత్రిలో చేర్పిస్తారు. తద్వారా పేషెంట్ చెల్లించిన ఫీజులో ఆసుపత్రి యాజమాన్యం నుంచి వారికి రావాల్సిన వాటా పొందుతారు.

పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్యశాధికారి

ఇంత తతంగం నడుస్తున్నప్పటికీ ఆసుపత్రుల వ్యాపారంపై అధికారులు దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. బాధితులు, ప్రజా సంఘాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ హాస్పిటల్ బిజినెస్ పై దృష్టి సారించడం లేదు. ప్రైవేట్ ఆసుపత్రుల అక్రమాలు, అరాచకాలను డీఎంహెచ్ఓ పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అలరించిన త్రాలాల

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :





అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో "త్రాలాల" పేరుతో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే ప్రారంభోత్స వానికి హాజరై వారు మాట్లాడారు ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహానికి పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని విద్యార్థుల కేరింతల మధ్య వేడుకగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని, తల్లిదండ్రుల లక్ష్యాలను సైతం చేధించి ఉన్నత స్థానాలలో స్థిరపడాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు చాలా ప్రశంసనీయమైన గుర్తింపు పొందిన స్థానాల్లో ఉన్నారని దేశ విదేశాల్లో కూడా వారు చాలా గొప్పగా స్థిరపడడం అల్ఫోర్స్ చేసిన కృషికి గొప్ప ఫలితమని నిదర్శనమని వారు కొనియాడారు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను వివిధ సందర్భాల్లో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. ప్రత్యేకంగా నరసింహస్వామి కాన్సెప్ట్, రామ్ సియారామ్, జానపద నృత్యాలు, ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని, చదువు పట్ల శ్రద్ధ వహిస్తారని వారు అనుకున్నటువంటి లక్ష్యాలను సైతం చాలా సులభంగా సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల

అనుమతుల కోసం ప్రదక్షిణలు

ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం, పనులు ఎప్పుడు?

రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు కొరవడిన అనుమతులు

రూ.10.85 కోట్ల పనులకూ మోక్షం ఎప్పుడో?

ఇంజినీరింగ్ విభాగంలో ఖాళీలతో పనులపై ప్రభావం

గోదావరిఖని, ప్రభాత వార్త:

రామగుండం నగర అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, అనుమతులు, ఇంజినీరింగ్ సిబ్బంది కొరత.. ఇలా ఒక్కో సమస్య అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయి. కోట్లాది రూపాయలతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినా వాటికి సాంకేతిక, పరిపాలనా అనుమతులు రావడానికి జాప్యం జరుగుతుండటంతో పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. దీంతో నగర అభివృద్ధిపై ఆశలు పెట్టుకున్న ప్రజలకు నిరాశే మిగులుతోంది.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు తక్షణమే అనుమతులు ఇవ్వాలని కోరుతూ రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఇటీవల హైదరాబాద్‌లో పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగం ఇంజనీర్ ఇన్ చీఫ్ వై. సాయపరెడ్డిని కలిశారు. ఈ పరిణామమే నగరంలో ప్రతిపాదిత పనులు ఎంతకాలంగా అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయనే ప్రశ్నకు దారితీస్తోంది.

రూ.50 కోట్ల పనులకు ఎదురుచూపులు

యూఐడీఎఫ్ పథకం కింద రామగుండం నగరంలో రూ.50 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన పలు సవరించిన పనులకు ఇప్పటికీ సాంకేతిక అనుమతులు, పరిపాలనా మంజూరు అవసరమని మేయర్ కోరారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నప్పటికీ అనుమతుల ప్రక్రియ పూర్తికాకపోవడంతో క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించేందుకు అవకాశం లేకుండా పోతోంది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల పనులు ఎప్పటికి పట్టాలెక్కుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.

మరో రూ.10.85 కోట్లకు అనుమతుల కోసం

డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.6.85 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన నూతన జూనియర్ కళాశాల భవన నిర్మాణం, టీయూఎఫ్ఐడీసీ పథకం కింద రూ.4 కోట్లతో ప్రతిపాదించిన శ్మశానవాటిక అభివృద్ధి పనులకు కూడా త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని మేయర్ కోరారు. విద్య, ప్రజా అవసరాలకు సంబంధించిన ఈ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా అనుమతుల దశలోనే నిలిచిపోవడం విమర్శలకు తావిస్తోంది.కోట్లాది రూపాయల నిధులు అందుబాటులో ఉన్నా అనుమతుల ప్రక్రియలో జాప్యం జరిగితే వాటి ప్రయోజనం ప్రజలకు ఎప్పుడు అందుతుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపాదనలు తయారు చేయడం కంటే వాటికి అనుమతులు తెచ్చి పనులు ప్రారంభించడంపైనే అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

ఖాళీ పోస్టులతో ఇంజినీరింగ్ పనులకు ఆటంకం

ఇక రామగుండం నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగంలో కొంతకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను కూడా వెంటనే భర్తీ చేయాలని మేయర్ కోరడం మరో కీలక అంశంగా మారింది. ఇంజినీరింగ్ విభాగంలో సిబ్బంది కొరత ఉంటే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, అంచనాలు, సాంకేతిక ప్రక్రియలు, పర్యవేక్షణ వంటి అంశాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఫలితంగా ఇప్పటికే అనుమతుల కోసం ఎదురుచూస్తున్న పనులు మరింత ఆలస్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళన ఉంది.

సానుకూల స్పందనతో సరిపెట్టకుండా

మేయర్ విజ్ఞప్తిపై పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగం ఇంజనీర్ ఇన్ చీఫ్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. అయితే ఇలాంటి హామీలు కార్యరూపం దాల్చి, అనుమతులు జారీ అయి, పనులు వాస్తవంగా ప్రారంభమైనప్పుడే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. కోట్లాది రూపాయలతో ప్రతిపాదించిన పనులు కార్యాలయాల మధ్య ఫైళ్లకే పరిమితం కాకుండా వేగంగా కదలాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు పరిష్కరించి, ఖాళీ పోస్టులను భర్తీ చేసి, నగరానికి కేటాయించిన నిధులు సకాలంలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడవాలి

జామా మసీదు మౌలానా మహమ్మద్ అజీముద్దీన్ అహ్మద్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శాంతి ర్యాలీ

పెద్దపల్లి, ప్రభాతవార్త: మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని జామా మసీదు మౌలానా మహమ్మద్ అజీముద్దీన్ అహ్మద్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జామా మసీదు నుంచి జండా చౌరస్తా, కమాన్, అయ్యప్ప టెంపుల్, బస్టాండ్ మీదుగా శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా మహమ్మద్ అజీముద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచశాంతికి ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా ప్రవక్త మార్గదర్శకాలను అనుసరించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవా లని కోరారు. వేడుకల సందర్భంగా మర్కాజ్ మిలాద్ కమిటీ



ఆధ్వర్యంలో ఎంబీ గార్డెన్ లో గత 2 రోజులుగా ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కాజ్ మిలాద్ కమిటీ ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

యంత్రాంగం.. నిర్లక్ష్యం

-జీపీ కార్యదర్శి, జీపీవోల అలసత్వం

-ఓ నిండు ప్రాణం

-బలిమామిడిపల్లిలో ఇల్లు కూలీ గృహిణి మృతి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలయ్యింది. పెంకుటిళ్లలో నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఇంటి పైకప్పు కూలీ నిద్రలోనే గృహిణి మృత్యువాత పడ్డ ఘటన కోనరావుపేట మండలం మామిడి పల్లి గ్రామంలో విషాదాన్ని నింపింది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మి (42) బుధవారం తెల్లవారుజామున మృతిచెందింది. రెక్కాడితే గానీ డొక్కాడని దీనస్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని పోషించే క్రమంలో ఆ ఇల్లలుని ఇంటి పై కప్పు రూపంలో మృత్యువు కబళించింది. మృతురాలు లక్ష్మికి భర్త కమలాకర్, కూతురు రోహిణి, కుమారుడు పవన్ ఉన్నారు.ప్రతి వానకాలంలో గ్రామాల్లో శిథిలావస్థలో చేరుకున్న ఇళ్లను తనిఖీలు చేసి అందులో నివాసముంటున్న కుటుంబాలను సురక్షి త ప్రాంతాల్లో నివసించేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. ఈక్రమంలో వర్షాకాలం ప్రారంభంలోనే రెవెన్యూ శాఖ పంచాయతీ రాజ్, పోలీస్ అధికారులు వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుంది. కానీ నామమాత్రంగా సర్వే చేసి ఎలాంటి శిథిలావస్థకు చేరిన ఇండ్లు లేవని ఇచ్చిన నివేదికే ఓ ఇంటి ఇల్లాలి ప్రాణం తీసింది. దీనికి ఆ కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎవ్వరు తీరుస్తారనే ప్రశ్నలను గ్రామస్తులు అడుగుతున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ వరలక్ష్మి ప్రమాద వివరాలను ఆడిగి తెలుసుకున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా అధికారులు గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్ల చుట్టూ తిరిగారు. ఇదే ముందు చేస్తే ఆ మహిళ ప్రాణం దక్కేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఏది ఏమైనా అధికార యంత్రాంగం పాలకుల నిరక్ష్యన్లికి నిండు ప్రాణం బలికాగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరమేంతైనా ఉంది.

సిఎంఆర్ ధాన్యం అక్రమ మళ్లింపు ఆరోపణలు

-రెండు రైస్ మిల్లులపై కేసు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ప్రభుత్వానికి చెందిన సిఎంఆర్ ధాన్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేసి స్వలాభం కోసం మళ్లించినట్లు వచ్చిన ఫిర్యాదుపై కొడిమ్యాల పోలీసులు రెండు రైస్ మిల్లులపై కేసు నమోదు చేశారు. జగిత్యాల జిల్లా టి జి ఎస్ సి ఎస్ సి ఎల్ జిల్లా మేనేజర్ అర్రగోవుల జితేంద్ర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమృత అగ్రో ఇండస్ట్రీస్ , హరిహర అగ్రో ఇండస్ట్రీస్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం ఏ1 ముక్క గంగాధర్, ఆయన భాగస్వాములు రబీ 202223, ఖరీఫ్ 202526 సీజన్లకు సంబంధించిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ పద్ధతిలో తీసుకుని సేకరించారు. అయితే కస్టమ్ మిల్లింగ్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలను పాటించకుండా ప్రభుత్వానికి సంబంధించిన సిఎంఆర్ ధాన్యాన్ని అక్రమంగా దుర్వినియోగం చేసి, స్వప్రయోజనాల కోసం మళ్లించినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కొడిమ్యాల పోలీసులు కేసు నమోదు చేసి, ఆరోపణలకు సంబంధించిన అంశాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసు దర్యాప్తులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు తెలిపారు.

రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఇమ్మడి గోవింద్

గార్ల,ఆగస్టు 26,ప్రభాతవార్త:

గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఇమ్మడి గోవింద్‌ను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ నెల 22,23,24తేదీల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్లలో జరిగిన రాష్ట్ర మహాసభల ఈ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషిచేస్తానన్నారు. గొర్రెల కాపరుల సంక్షేమం, రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదాల్లో మరణిస్తున్న గొర్రెల కాపరుల కోసం రూ.10లక్షల ఎక్స్ గ్రెషియా అందించాలని డిమాండ్ చేశారు.

గోవిందా నామస్మరణతో.. మారుమ్రోగిన జమ్మికుంట

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రినగర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం పురస్కరించుకుని బుధవారం ఉదయం ఆలయంలో స్వామివారికి 108 కలశాలతో కన్నుల పండుగగా అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజరులు కసుఒజ్జుల వేణుగోపాలచారి, డింగరి హరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో కలశాలను స్వామివారికి అందిస్తూ, గోవిందా నామస్మరణ చేసారు. అశేశంగా తరలివచ్చిన వందలాది



మంది భక్తుల గొంతుకలతో గోవిందా నామస్మరణ ఆలయ ప్రాంగణంలో మార్మోగాయి. ప్రతిమాసంలో శ్రావణ నక్షత్ర పర్వదినాన స్వామివారికి గత 20 సంవత్సరాలుగా అభిషేకాలు నిర్వహిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల్లో ఇబ్బందులతో జీవకోటి అతలాకుతలమవుతున్నదని, పంటలు లేక రైతన్నలు నింగికేసి ఎదురుచూపులు చేస్తున్నారని, సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా వెల్లడించారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్వామి వారి ప్రత్యేక దర్శనానికి జనం అశేశంగా తరలివచ్చారు. ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులతో పాటు శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో గోవింద గీతాలు ఆలపించారు.

ఈ నెల 27న గ్రామ సభలు

భీమారం, ప్రభాతవార్త:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియలో భాగంగా ఈ నెల 27న గ్రామ సభలు, వార్డు సభలు తప్పనిసరిగా నిర్వహించాలని బిఎల్ఓ లకు అధికారులు సూచించారు.సభలో ముసాయిదా ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను బహిరంగంగా చదివి వినిపించడంతో పాటు, అర్హులైన భారతీయ పౌరుల పేర్లు జాబితాలో లేకపోతే గుర్తించి నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ యువకులు ఫామ్6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, ముసాయిదా జాబితాలో పేర్లు, వివరాల్లో తప్పులు లేదా మార్పులు ఉంటే ఫామ్ 8, అనర్హులైన ఓటర్లపై అభ్యంతరాలు ఉంటే ఫామ్7 ద్వారా దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాలు, ధృవీకరణకు సంబంధించిన ఈసీఐ కాలపరిమితులు, విధానాలు, అవసరమైన పత్రాలపై ప్రజలకు అవగాహన



కల్పించాలని సూచించారు. సర్ ప్రక్రియకు సంబంధించిన ఇతర ముఖ్యమైన అంశాలను కూడా గ్రామ సభల్లో వివరించాలన్నారు.గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన ఫొటోలు, పూర్తి వివరాలను బిఎల్ఓలు రిజిస్టర్లో తప్పనిసరిగా నమోదు చేసి భద్రపరచాలని అధికారులు ఆదేశించారు. బిఎల్ఓలు సూచనలను ఖచ్చితంగా పాటించి సభలను విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

సామూహిక శ్రీ వేంకటేశ్వర స్వామి వ్రతం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో శ్రావణమాసం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని సామూహిక శ్రీ వేంకటేశ్వర



స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిర్నంది నరసింహాచారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చన లు చేపట్టారు. పట్టణానికి చెందిన తనువుల రాజశేఖర్ మాధవి, గట్ల శివకుమార్ కల్పన దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ యతి రాజనరసయ్య, మాజీ ధర్మకర్తలు నేతి శ్రీకాంత్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయ్, చిట్యాల పద్మ, ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

బస్సులో జనం ఫుల్.. కలెక్షన్ నిల్

80మంది ప్రయాణికులు.. అందులో ఇద్దరే పురుషులు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఏ మహానీయుని మదిలో మెదిలిన.. సంకల్ప బలమేమో కానీ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. సక్సెస్.. గ్రాండ్ సక్సెస్.. ఇంత వరకు బాగానే ఉంది. అల్లుని నోట్లో శని అన్నట్లు.. ఆర్టిసీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నాటి నుండి నేటికి ఇంక అప్పుల ఊబిలోనే కొట్టుమిట్టాడుతూనే ఉంది. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్ని రకాల చర్యలు చేపట్టిన ఎక్కడ వేసిన గొంగడి ఆ కార్పోరేషన్‌లో అక్కడే ఉంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..ఆర్టిసీ బస్సులో 80 మంది ప్రయాణికులు కిక్కిరిసి పోయారు. అందులో 78మంది మహిళలు ఉండగా, ఇద్దరు మాత్రమే పురుషులు ఉన్నారు. దీనితో బస్సులో ప్రయాణికులు ఫుల్.. కలెక్షన్ మాత్రం నిల్ అని బస్సు కండక్టర్ ఆవేదన వ్యక్తం చేస్తున్న మాటలు అందరిని ఆలోచింపజేస్తున్నాయి. ఆర్టిసీ అధికారులు మాత్రం కలెక్షన్ పెద్ద మొత్తంలో తేవాలంటున్నారు. ఎక్కడ చూసిన బస్సు ఎక్కిన ప్రయాణికుల్లో అత్యధిక శాతం మహిళలు ఉండడంతో పురుషుల సంఖ్య అతి తక్కువగా ఉండడంతో కలెక్షన్ సామాన్యంగా వస్తున్నదని ఆ కండక్టర్ ప్రయాణికులతో ఆవేదన వ్యక్తం చేసుకున్నాడు. ప్రభుత్వం మహిళల కోసం ఫ్రబస్సు స్కీం పెట్టింది..అందుకు అనుగుణంగా మేం పనిచేస్తున్నాం.. డిపోలలో అధికారులు రాబడి కోసం వేదించవద్దని చేతులెత్తి వేడుకుంటున్నారు. ఆధార్ కార్డు వచ్చిన కొత్తలో ఫ్రీ అనే పదం అప్పుడు లేదు.. ఇప్పుడు మహిళలకు ఆధార్ కార్డు విలువ అంటే ఏమిటో తెలుసుకుని



గడప దాటాలంటే ఆధార్ కార్డును కళ్లకు అద్దుకుంటున్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, జమ్ము కాశ్మీర్, ఢిల్లీ, వెస్ట్ బెంగాల్, పంజాబ్, కేరళ రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు స్కీం నూటికి నూరు శాతం అమలవుతున్న తీరుపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. కార్పోరేషన్ ఇల్లు మాత్రం గుల్ల అవుతుంది. మునుముందు కాలం ఎలా తీర్పు చెబుతుందో చూద్దాం.

నేడు పలు ఏరియాల్లో కరెంటు కోతలు

కోరుట్ల, ప్రభాతవార్త: పట్టణంలోని పలు ఏరియాలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కరెంటు కోత విధించనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 కెవి, ఎల్టి లైన్ల లో ఎత్తుపోళ్ళు అమర్చుట దృష్ట్యా ఆదర్శనగర్, బంజారా నగర్, ఎస్కాన్ గుట్ట ఏరియా, ఎస్ఎఫ్ ఎస్ స్కూల్ ఏరియా, జి ఎస్ గార్డెన్ ఏరియా, మెట్పల్లి హైవేలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కోరుట్ల వార్త



అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

27 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

మేడిపల్లి, ప్రభాతవార్త :



ఉమ్మడి మేడిపల్లి మండలంలోని అంగన్వాడీ పోస్టులకు తొంబరావుపేట గ్రామానికి 23, మేడిపల్లి 9, గోవిందారం 11, పసునూరుకు 10 ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. అర్హులైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 5 వరకు జిల్లా ఇన్సిడెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సీడీపీవో జయప్రద తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్ల ఒరిజినల్స్‌తో పాటు గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన యువకుడు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మోత్కురావు పేట గ్రామానికి చెందిన ఎగుర్ల రాధ జ్వరంతో బాధపడుతూ జగిత్యాల లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు అత్యవసరంగా ప్లేట్లెట్స్ అవసరమని వైద్యులు సూచించడంతో కుటుంబ సభ్యులు బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన నరేష్ సూచన మేరకు పసునూర్ గ్రామానికి చెందిన ఈర్నాల తిరుపతి ఆస్పత్రికి చేరుకుని ప్లేట్లెట్స్ దానం చేశారు. అత్యవసర సమయంలో ముందుకు వచ్చి ప్లేట్లెట్స్ దానం చేసిన తిరుపతిని బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులు, గ్రామస్థులు అభినందించారు.

శాంతి,సౌభ్రాతృత్వంతో పండుగలు నిర్వహించుకోవాలి

– జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

– మిలాద్‌ఉన్‌నబి పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లా వ్యాప్తంగా మిలాద్‌ఉన్‌నబి పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలు శాంతియుత వాతావరణంలో జరిగాయని, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్‌ఉన్‌నబి పండుగ శుభాకాంక్షలు తెలిపి కీర్ పంపిణీ చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని, హిందూ, ముస్లిం సోదరులు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అన్ని పండుగలను పరస్పర సహకారంతో, సోదరభావంతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. మిలాద్‌ఉన్‌నబి వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసి ర్యాలీ సజావుగా జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టామన్నారు.

ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి15 కోట్లతో పునర్నిర్మాణం

దాతల సహకారంతో 22 వసతి గృహాలు

స్తపతితో కలిసి భూమి పూజ చేసిన విప్పు విజయరమణ రావు





ఓదెల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయాల్లో ఒకటైన పెద్దపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని దశలవారీగా అభివృద్ధి చేసి భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు.బుధవారం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని సందర్శించిన విజయరమణ రావు ముందుగా ఆలయానికి వచ్చిన ప్రభుత్వ విప్పుకు ఆలయ లాంచనాలతో అధికారులు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ శాఖ స్థపతి వల్లి నాయకంతో కలిసి ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. దాతల సహకారంతో భక్తుల కోసం నూతనంగా నిర్మించనున్న 22 వసతి గృహాల సముదాయానికి స్థపతి వల్లి నాయకంతో కలిసి ప్రభుత్వ విప్పు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ. ఇప్పటికే రూ.1.30 కోట్లతో రహదారులు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆలయ పునర్నిర్మాణానికి రూ.15 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఆలయానికి నూతన గోపురాలు,రాతి శిల్పాలతో ప్రాకారం నిర్మించి ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. అదేవిధంగా పర్యాటక శాఖ నుంచి మరో రూ.8 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు మంజూరు కానున్నాయని తెలిపారు. చీకట్ల మొండయ్య ఆధ్వర్యంలో దాతల సహకారంతో 22 నూతన వసతి గృహాలకు ఈరోజు పనులు ప్రారంభించడానికి భూమి పూజ చేశామన్నారు రానున్న రోజుల్లో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఆలయ ఈవో బి సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, మాజీ ఎం పి టి సి బోడకుంట చిన్నస్వామి వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ఉపసర్పంచులు,నాయకులు గోలి లింగారెడ్డి, తంగేళ్ల నరసింహారెడ్డి, నిమ్మ నాయక్, బొంగుని రమ శ్రీనివాస్, పడాల రాజు, చొప్పరి రాజయ్య, పుప్పాల శంకర్, అంకం రమేష్, రెడ్డి రజనీకాంత్, గోపతి శ్రీలత ప్రవీణ్, మూల సంపత్ రెడ్డి, గడిగొప్పుల సంతోష్, అల్లం సతీష్, కానిగంటి శంకరయ్య, మార్క సతీష్, కొండ్ర లక్ష్మణ్, దూలం సదానందం, రాచర్ల రాకేష్, అధికారులు నాయకులు పాల్గొన్నారు

వరద ముంపునకు శాశ్వత పరిష్కారం ఏదీ?

సుందిళ్ల నుంచి రామగుండం వరకు కరకట్ట నిర్మించాలి

ఏటా వరదలొస్తున్నా హామీలకే పరిమితమైన పాలకులు

రూ.కోట్ల అంచనాలు ప్రకటించడమే తప్ప పనులు

ముందుకు సాగని వైనం

భూసేకరణ, అంచనాలు పూర్తిచేసి పనులు

ప్రారంభించాలని డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:





గోదావరి వరదలతో రామగుండం నగర పరిధిలో ఏటా తలెత్తుతున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సుందిళ్ల బ్యారేజీ నుంచి రామగుండం వరకు సుమారు 5 కి.మీ. మేర కరకట్ట నిర్మించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రామగుండం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న రామగుండం నగరానికి వరద ముప్పు ప్రతి వర్షాకాలంలో వెంటాడుతోందని దినేష్ పేర్కొన్నారు. భారీ వర్షాలు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటి విడుదల సమయంలో గోదావరి నీటిమట్టం పెరగడంతో మేడిపల్లి, మల్కాపురం, సప్తగిరికాలనీ, ఉదయ్‌నగర్, రెడ్డికాలనీ, ప్రశాంత్‌నగర్, శ్రీనగర్‌కాలనీ, గంగానగర్, పవర్‌హౌస్ కాలనీ తదితర లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు.ముంపు ప్రాంతాలను అభివృద్ధి చేసి వరదల నుంచి రక్షి స్తామని గత పాలకులు పలుమార్లు హామీలు ఇచ్చారని దినేష్ అన్నారు. కరకట్ట నిర్మాణానికి ఒకసారి రూ.130 కోట్లు, మరోసారి రూ.200 కోట్లు, ఇంకోసారి రూ.400 కోట్లు అవసరమవుతాయని ప్రకటించినా ఆ తర్వాత ఆ ప్రతిపాదనలు ఏమయ్యాయో పట్టించుకోలేదని విమర్శించారు. వరద వచ్చిన ప్రతిసారీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా శాశ్వత చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు.సుందిళ్ల బ్యారేజీ నుంచి రామగుండం వరకు కరకట్ట నిర్మాణానికి ముందుగా భూసేకరణ చేపట్టాలని, సమగ్ర సర్వే నిర్వహించి సాంకేతిక అంచనాలు రూపొందించాలని దినేష్ కోరారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పించి నిర్మాణ పనులను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కరకట్ట నిర్మాణంతో వరదల నుంచి ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కలగడమే కాకుండా గోదావరి తీరాన్ని సుందరీకరించే అవకాశం ఉంటుందని తెలిపారు.కరకట్టను కేవలం వరద నియంత్రణ నిర్మాణంగా కాకుండా గోదావరి తీర అభివృద్ధిలో భాగంగా చేపట్టాలని దినేష్ సూచించారు. తీర ప్రాంతాన్ని సుందరీకరించి పర్యాటక వసతులు కల్పిస్తే రామగుండానికి కొత్త పర్యాటక ఆకర్షణగా మారుతుందని, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా కరకట్ట నిర్మాణానికి అవసరమైన ప్రక్రియను ప్రారంభించాలని ఆయన కోరారు.

ఉచిత టెరీజియం శస్త్రచికిత్స విజయవంతం

ఓదెల, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి విజన్ కేర్ ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రానికి చెందిన ఎంబడి భాగ్యలక్ష్మికి ఉచిత టెరీజియం (కంటిపై పొర) శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. క్లబ్ డైరెక్టర్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఎల్ఎన్, లగిశెట్టి వంశీ పర్యవేక్షణలో శస్త్రచికిత్స జరిగింది. గ్రామీణ ప్రాంతాల పేదలకు ఉచిత కంటి వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్లబ్ ఛార్టర్డ్ ప్రెసిడెంట్, విజన్ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఎల్ఎన్, పూదరి దత్తాగౌడ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి, వైద్య బృందం, క్లబ్ సభ్యులను అభినందించారు.

ఆరోగ్యకరమైన జీవితనికై మద్దతిస్తాం

లయన్స్ క్లబ్ పలు సేవా కార్యక్రమాలు

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:



పునరావాసం పొందుతున్న వారి జీవితాలు సంపూర్ణ ఆరోగ్యకరంగా మెరుగుపడేందుకు పూర్తి మద్దతిస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మ్యాదం శివకాంత్ అన్నారు. మహిళా సమానత్వ దినోత్సవం, మదర్ థెరిసా జన్మదినం సందర్భంగా శక్తి సదన్ లో కరీంనగర్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320జి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలనే సందేశంతో మహిళా వాలంటీర్ లకు కాటన్ బ్యాగులను పంపిణీ చేశారు. మాదకద్రవ్యాల వ్యసన విముక్తి పునరావాస కేంద్రంలో వస్త్ర సంచులు, బిస్కెట్లు పంపిణీ చేసారు. శక్తి సదన్‌లో స్వచ్ఛమైన తాగునీరుకై వాటర్ ఫిల్టర్‌ను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి బట్టు వినోద్, కోశాధికారి మెతుకు కె.చైతన్య, జోన్ ఛైర్మన్ ముక్క శరత్ కృష్ణ, కొండా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సౌకర్యం కోసం కొత్త వేరియంట్లు

మారుతి సుజుకి సీసీఓ దేబ్జ్యోతి దత్తా

ఆదర్శ ఆటోమోటివ్స్‌లో న్యూ బ్రెజ్జా మాస్ డెలివరీ



కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త :

వినియోగదారుల సౌకర్యార్థం మార్కెట్లోకి తమ కంపెనీ కొత్త వేరియంట్లను తీసుకొస్తున్నట్లు మారుతి సుజుకి సీసీఓ దేబ్జ్యోతి దత్తా తెలిపారు. స్థానిక ఆదర్శ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి మారుతి సుజుకి ఎరీనా షోరూమ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన న్యూ బ్రిజ్జా కార్ గ్రాండ్ మాస్ డెలివరీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై, మాట్లాడారు. నూతన ఖిన్యూ బ్రెజ్జాఖి వాహనాన్ని రీజనల్ మేనేజర్ శ్రీ జి.పార్థిబన్ తో కలిసి లాంచ్ చేసి మాస్ డెలివరీ ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకే రోజులో 15 మంది కస్టమర్లకు నూతన న్యూ బ్రెజ్జా కార్లను అందజేసి, సంస్థ ఒక మైలురాయిని నెలకొల్పిందన్నారు. న్యూ బ్రిజ్జా కార్ డిజైన్, ఫీచర్లు, కంఫర్ట్, డ్రైవింగ్ అనుభవంపై కస్టమర్లు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆదర్శ ఆటోమోటివ్స్ అందించిన సేవలకు గాను తమ సంతృప్తికరమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ గ్రూప్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ బ్రబూరుగు సత్యనారాయణ గౌడ్, డైరెక్టర్ విజయ్ గౌడ్, సీఈఓ నళినికాంత్,జనరల్ మేనేజర్ మధు, ఆదర్శ ఆటోమోటివ్స్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ లో "మధుసుదను" డు ,విధి నిర్వహణలో స్ఫూర్తి ప్రదాత

-ఎక్కడ విధులు నిర్వహించినా మంచి గుర్తింపు
- ప్రజలకు, సిబ్బందికి అందుబాటులో ఉండే అధికారి.
- విద్యుత్ శాఖలో మచ్చలేని సేవలు ఉత్తమ సేవలకు పలుమార్లు ప్రశంసలు.

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

విధి నిర్వహణలో అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ గౌతమ్ మధుసూదన్ తన సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు శాఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ సహోద్యోగులకు సైతం స్ఫూర్తిగా నిలుస్తున్నారు. విద్యుత్ శాఖలో రైతులకు వినియోదారులకు అందుబాటులో ఉంటూ వేలాది మంది కీ సేవలందిస్తు.ఇబ్బందికి ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిస్తూ సమర్థవంతమైన పాలనను విద్యుత్ శాఖలో అందిస్తున్న గౌతమ మధుసున్ కథనం...

నాన్న రాజమల్లయ్య స్ఫూర్తితో :

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల పట్టణానికి చెందిన గౌతమ్ రాజమల్లయ్య - శంకరమ్మ దంపతుల కుమారుడు మధుసూదన్. విద్యుత్ శాఖలో 1969 నుంచి 2005 వరకు సేవలందించి జేఏఓగా పదవీ విరమణ పొందిన తన తండ్రి రాజమల్లయ్యను ఆదర్శంగా తీసుకుని మధుసూదన్ ఉన్నత విద్యను అభ్యసించారు. వరంగల్‌లో డిప్లొమా పూర్తి చేసి, హైదరాబాద్ జేఎన్‌టీయూలో బీటెక్ పట్టా సాధించారు.విద్యుత్ శాఖలో ఉద్యోగావకాశాల కోసం నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి 1992లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జైపూర్ మండలంలో సబ్ ఇంజనీర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం 1997లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జూలపల్లి మండలంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టారు. శాఖాపరమైన పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తూ 2002లో ఏడీఈగా పదోన్నతి పొందారు. సుల్తానాబాద్, కరీంనగర్, హన్మకొండ ప్రాంతాల్లో ఎడిఈగా సేవలందించిన ఆయన తన సమర్థతతో ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. అనంతరం డివిజనల్ ఇంజనీర్‌గా 2017 లో పదోన్నతి పొంది. నిర్మల్ జిల్లా కేంద్రం లో పనిచేశారు. బదిలీ పైన మహబూబాబాద్ జిల్లాకు బదిలీ పైన వెళ్ళారు. 2025 లో మెట్‌పల్లి డివిజన్ మళ్ళీ బదిలీ పైన వచ్చి సమర్థవంతమైన పరిపాలన అందిస్తున్నారు.

ఉత్తమ సేవలకు రాష్ట్రస్థాయి గుర్తింపు :

విద్యుత్ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న మధుసూదన్‌కు పలుమార్లు ప్రశంసలు లభించాయి. కింది స్థాయి ఉద్యోగుల పనితీరును సమన్వయం చేస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.2025 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖలో వివిధ విభాగాల్లో ఉత్తమ



ప్రతిభ కనబర్చిన అధికారులకు అందించే అభినందన పురస్కారాన్ని కార్పొరేట్ కార్యాలయంలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా



మెట్‌పల్లి డివిజన్ రాష్ట్రవ్యాప్తంగా నాల్గవ స్థానంలో నిలవడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.ఇటీవల ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ లత తదితర ఉన్నతాధికారుల సమక్షంలో ఉత్తమ అధికారిగా మరోసారి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

వినియోగదారుల సేవే లక్ష్యం :

ఉద్యోగ జీవిత ప్రారంభం నుంచి నేటి వరకు ప్రజాసేవకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న మధుసూదన్, వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. సిబ్బందితో స్నేహ పూర్వకంగా మెలుగుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాఖ ప్రతిష్టను పెంచుతున్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో పనిచేస్తున్న మధుసూదన్ యువ ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

విద్యుత్ సమస్యలపై సత్వర పరిష్కారం :
క్షణాల్లో ఫైళ్లపై సంతకాలు:

విద్యుత్ సమస్యల పరిష్కారంలో అధికారులు వేగంగాస్పందిస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంతో పాటు అవసరమైన ఫైళ్లపై సంతకాలను సైతం సత్వరమే పూర్తి చేస్తున్నారని,మెట్‌పల్లి విద్యుత్‌శాఖ డివిజన్ ఇంజనీర్ మధుసూదన్ ప్రజల సమస్యలపై ప్రత్యేకదృష్టి సారిస్తూ, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్లు, స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు తదితర సమస్యలపై వచ్చిన వినతులను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపుతున్నారు.

సమస్య చెప్పగానే స్పందన :

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగానే స్పందన లభిస్తుండటంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన అనుమతులు, ఫైళ్లపై సంతకాలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవడం వల్ల పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రజల మన్ననలు :

విద్యుత్ సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్న డీఈ మధుసూదన్ పనితీరుపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తే ప్రభుత్వ శాఖలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

బాధ్యతాయుతంగా పనిచేస్తే గుర్తింపు:
గౌతమ మధుసూదన్
విద్యుత్ శాఖ డిఈ మెట్‌పల్లి



నిబద్ధతతో , నిజాయితీగా,బాధ్యతాయుతం గా పనిచేస్తే గుర్తింపు అనేది సహజంగానే వస్తుంది. విద్యుత్ శాఖ లో వేలాది మంది రైతులు, వినియోగదారుల తో మమేకమై పని చేయడం ఎంతోఆనందాన్ని కలిగిస్తోంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలి. సమస్యల పరిష్కారంలో వేగం, పనిలో పారదర్శకత, ప్రజల పట్ల బాధ్యత ఉంటే సంస్థకు మంచి పేరు వస్తుంది. భవిష్యత్తులో కూడా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తాం.

వి.వి. రావుపేట్ జెడ్పీహెచ్ఎస్‌కు సైన్స్ ల్యాబ్ మంజూరు

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని వి.వి. రావుపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సైన్స్ ల్యాబొరేటరీ మంజూరు కావడంతో బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించేందుకు ఈ ల్యాబొరేటరీ ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ పథకం కింద ఈ సైన్స్ ల్యాబొరేటరీ మంజూరైంది. 2026-27 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర వార్షిక కార్యాచరణ ప్రణాళిక, బడ్జెట్‌కు సంబంధించి జూన్ 10న జరిగిన సమావేశంలో ఆమోదం లభించింది. ఈ పథకం కింద 9, 10వ తరగతులు ఉన్న ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలల్లో సైన్స్ ల్యాబొరేటరీలను ఏర్పాటు చేయనున్నారు.ఒక్కో పాఠశాలకు సుమారు రూ.26 లక్షలు మంజూరు కాగా, ఇందులో రూ.25 లక్షలు సైన్స్ ల్యాబొరేటరీ గది నిర్మాణానికి, రూ.1 లక్ష సైన్స్ ల్యాబ్ పరికరాల



కొనుగోలుకు కేటాయించారు. ప్రయోగాత్మక విద్యకు దోహదం ల్యాబొరేటరీ అందుబాటులోకి రావడంతో విద్యార్థులు పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాల ద్వారా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని వి.వి. రావుపేట్ సర్పంచ్ కనుముల వెంకటేష్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్‌పై ఆసక్తిని పెంచేందుకు ఈ ల్యాబ్ దోహదపడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్థానిక ఎంపీ ధర్మపురి అరవింద్కు వి.వి. రావుపేట్ యువ నాయకుడు బైన ప్రశాంత్తో పాటు గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంత పాఠశాలకు ఆధునిక సౌకర్యం అందుబాటులోకి రావడం విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు.



మెట్‌పల్లి వార్త

స్వీపర్ కుటుంబానికి అండగా మల్లాపూర్ సర్పంచ్, పాలకవర్గం

మృతుడి సేవలను గుర్తించి రూ.10 వేల ఆర్థిక సాయం

మల్లాపూర్ ,ప్రభాతవార్త, ఆగస్టు 26:



మల్లాపూర్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా స్వీపర్‌గా సేవలందించిన అల్లాడి (బుక) దయాకర్ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానికులు విషాదం వ్యక్తం చేశారు.దయాకర్ గ్రామ పంచాయతీకి అందించిన సేవలను గుర్తించిన మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, పాలకవర్గ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. దయాకర్ గ్రామ పంచాయతీలో ఎన్నో సంవత్సరాలుగా స్వీపర్‌గా పనిచేస్తూ తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని తెలిపారు. ఆయన అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని, కష్టకాలంలో ఆయన కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముస్కూరి రమేష్, అరికుప్పల చిన్న రాజం, ఎనుగంటి నరేష్, కాశవత్తుల గంగారెడ్డి, ముత్యాల గంగారాజం, అల్లె లత-చంద్రయ్య, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం

మల్లాపూర్ ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలనే సందేశంతో రాఘవపేట గ్రామ పంచాయతీ 8వ వార్డులో వార్డ్ మెంబర్ నత్తి రాము పేర్కొన్నారు.అనంతరం మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక మొక్క అంటే కేవలం చెట్టు కాదు..ఆ చెట్టు మన భవిష్యత్ తరాలకు అందించే స్వచ్ఛమైన గాలి, చల్లని నీడ, ఆరోగ్యకరమైన వాతావరణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలోవార్డ్ మెంబర్ నత్తి లక్ష్మణ్,రాజయ్య శివ పాల్గొన్నారు.

నేడు ఎస్ఐఆర్ వార్డు సభలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ బుధవారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వార్డు సభల్లో సంబంధిత బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రజలకు చదివి వినిపించనున్నారనీ తెలిపారు.జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన మార్పులు, అభ్యంతరాల కోసం ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారాలను సమర్పించేలా ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.ఎన్నికల సంఘం పరిశీలకులు సభలను పర్యవేక్షించే అవకాశం ఉన్నందున కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కార్యక్రమ నిర్వహణలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత వార్డు అధికారులనే బాధ్యులుగా చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హరిహరపుత్ర అయ్యప్ప ఆలయంలో వైభవంగా కోటి కుంకుమార్చన

– నాలుగో రోజు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు
– రాఖీ పౌర్ణమికి రోజున సామూహిక సత్యనారాయణ వ్రతాలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి కోటి కుంకుమార్చన





మహోత్సవాలు ఆధ్యాత్మిక శోభతో భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గత నాలుగు రోజులుగా శాస్త్రోక్తంగా సాగుతున్న ఈ పూజా క్రమంలో భాగంగా, బుధవారం నిర్వహించిన నాలుగోరోజు కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.నాలుగో రోజు బుధవారం కార్యక్రమంలో సుమారు 500 మంది శ్రీమాతలు సాంప్రదాయబద్ధంగా ఎరుపు పసుపు రంగు చీరలు ధరించి కుంకుమార్చనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణలు,లలితా సహస్రనామ పారాయణాల నడుమ అమ్మవారికి పసుపు కొమ్ముల దండలతో విశేష అలంకరణ చేశారు.లలితా త్రిపురసుందరి దేవి దివ్య మంగళరూపం, మహిళల భక్తి నివేదనలతో ఆలయ ప్రాంగణ మంతా శోభాయమానంగా మారింది. అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్, గురుస్వామి రాచ విద్యాసాగర్ మాట్లాడుతూ... లోక కల్యాణం, పట్టణ అ భివృద్ధి, కుటుంబ సౌభాగ్యాలను కాంక్షిస్తూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఈ కోటి కుంకుమార్చన మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈనెల 23వ తేదీన ప్రారంభమైన ఈ పవిత్ర పూజలు 27వ తేదీ వరకు కొనసాగుతాయని వెల్లడించారు. ఇప్పటివరకు సుమారు 2,000 మంది మహిళా భక్తులు ఈ కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారని ఆయన తెలిపారు.ఈ ఆధ్యాత్మిక యజ్ఞం మరో రెండు రోజులు కొనసాగుతున్నందున, పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రోజువారీ పూజల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికీ నిత్య అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాఖీ పౌర్ణమి రోజున ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతాలువరలక్ష్మీ వ్రతం మరియు రాఖీ పౌర్ణమి శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి ఉచిత సామూహిక వ్రతాలు నిర్వహించనున్నట్లు చైర్మన్ రాచ విద్యాసాగర్ గురుస్వామి వెల్లడించారు. భక్తులకు కావాల్సిన పూజా సామాగ్రిని ఆలయ కమిటీ తరుఫున సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్రతంలో పాల్గొనదలచిన భక్తులు సాంప్రదాయ దుస్తులు (ధోతి, చీర) ధరించి, తమ వెంట కేవలం కొబ్బరికాయ,పసుపు, కుంకుమ మాత్రమే తీసుకురావాలని కోరారు.ఈకార్యక్రమం లో ఆలయ ప్రధానకార్యదర్శి గడ్డం భగవాన్, ధర్మకర్తలు కూన సురేష్,కోటేష్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రచారం జోరు.. పాఠాలు జీరో ఎమ్మెల్యే కేటీఆర్ అరుదైన కానుక

హ్యూమనాయిడ్ రోబోనెల రోజులు గడిచిన విద్యార్థులకు రోబో బోధనలు శూన్యం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

"అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని" అనే చందంగా విద్యా వ్యవస్థ తయారైంది. ప్రపంచంలో వాడుతున్న సాంకేతిక విద్యను ఈ ప్రాంతం విద్యార్థులకు అందించాలనే సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే తారక రామారావు పుట్టినరోజు కానుకగా అందించిన హ్యూమనాయిడ్ రోబో టీచర్ నిర్వీర్యమైంది.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గీతా నగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, ఆర్భాటంగా ప్రారంభించిన తెలంగాణలోనే మొట్టమొదటి కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత హ్యూమనాయిడ్ రోబో టీచర్ కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితమైంది. గత నెల కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఖిగిఫ్ట్ ఏ స్మైల్‌ఖి కార్యక్రమంలో భాగంగా దాతల సహకారంతో ఈ అధునాతన రోబోను పాఠశాలకు బహుమతిగా అందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంతో ఘనంగా ఈ రోబో బోధనను ప్రారంభించినప్పటికీ , నేటి వరకు విద్యార్థులకు ఒక్క రోబో పాఠం కూడా అందుబాటులోకి రాలేదు. తీరని డిజిటల్ కలలు..ప్రభుత్వ



పాఠశాల విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ కార్యదర్శి) పై అవగాహన పెంచడానికి, తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో సందేహాలను నివృత్తి చేయడానికి ఈ రోబోను తీసుకువచ్చారు. అయితే, ప్రారంభించి రోజులు గడుస్తున్నా దానికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ అనుసంధానం గానీ, ఉపాధ్యాయులకు సరైన శిక్షణ గానీ ఇవ్వకపోవడంతో బోధన పూర్తిగా నిలిచిపోయింది. డిజిటల్ పాఠాలు వినవచ్చని ఎంతో ఆశగా ఎదురుచూసిన విద్యార్థులకు నిరాశే మిగిలింది.తెలంగాణలోనే విద్యా రంగంలో ఒక వినూత్న అడుగుగా ప్రచారం పొందిన ఈ ప్రాజెక్టును ఇలా నిరక్ష్యం చేయడం సరికాదని స్థానికులు డిమాండ్ చేస్తున్నారుటీచర్లకు శిక్షణ లేకపోవడం..రోబోను క్లాస్‌రూమ్‌లో ఎలా ఆపరేట్ చేయాలో, విద్యార్థుల సిలబస్‌కు అనుగుణంగా దాన్ని ఎలా ఉపయోగించాలో స్థానిక ఉపాధ్యాయులకు కనీస శిక్షణ ఇవ్వలేదు.

ప్రజావాణితో మార్గం సుగమం

– పొలానికి దారి సమస్యపై ప్రజావాణిలో
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఈ నెల 3వ తేదీన ఫిర్యాదు.
– జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సమస్యకు పరిష్కారం.
– దాదాపు 25 ఏండ్ల తరువాత పొలంలో నాట్లు.
– తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల రైతు హర్షం.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్న దారి సమస్యకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి మార్గం చూపింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తును వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించగా, ఎన్నో ఏండ్లుగా చూస్తున్న సమస్యకు మార్గం సుగమం అయింది. ఏండ్ల తరబడిగా బీడుగా ఉన్న భూమిలో ఇప్పుడు వరినాట్లు పడి పచ్చదనం.. ఆ కుటుంబంలో సంతోషం నింపుతున్నది. ప్రజావాణిలో తమ సమస్యకు పరిష్కారం లభించడంతో ఆ రైతు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

దశాబ్దాలుగా ఇబ్బందులు..తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సందిరి రాజుకు సర్వే నెంబర్ 173లో 2 ఎకరాల 20 గుంటల భూమి ఉంది. దాని వద్దకు వెళ్లేందుకు సరైన దారి లేక దాదాపు 25 ఏండ్లుగా



ఇబ్బంది పడుతున్నారు. తన భూమిని బీడుగానే పెడుతున్నారు. తన ఇబ్బందిపై ఈ నెల 03వ తేదీన సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో రాజు కుటుంబ సభ్యులు వచ్చి... జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన సమస్యను పరిష్కరించాలని తంగళ్ళపల్లి రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

నెరవేరిన కల.. నాట్లు: జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా తంగళ్ళపల్లి మండల రెవెన్యూ అధికారులు జిల్లెల్ల గ్రామానికి చేరుకొని సందిరి రాజు తన పొలం వద్దకు చేరుకునేందుకు దారిని ఇప్పించారు. తన దారి సమస్యకు పరిష్కారం దొరకడంతో రాజు తన పొలాన్ని దున్ని సంతోషంగా వరి నాట్లు వేశారు. దాదాపు 25 ఏండ్లుగా పడుతున్న ఇబ్బందిని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిష్కరించారని హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కు ఆ రైతు కృతజ్ఞతలు తెలియజేశారు.

సిరిసిల్ల వార్త

సచివాలయం ముట్టడి విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ అనంతరం మాలలు మాల అనుబంధ కులాలకు విద్య ఉద్యోగాలు పదోన్నతుల్లో జరుగుతున్న అన్యాయం నిరసిస్తూ ఈనెల 31న తలపెట్టిన సచివాలయం ముట్టడిని విజయవంతం చేయాలని జిల్లా మాలల ఐక్యవేదిక నాయకులు ఎగదండి స్వామి పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్సీ రోస్టర్ విధానాన్ని తక్షణమే సవరించకపోతే మాలల ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.అన్ని గ్రామాల మాలలు ,మాల ఉప కులాలు విద్యార్థులు యువతి యువకులు పాల్గొని ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బండ రమేష్, రెడ్డిమల్ల రాజనర్సు, ఎడబోయిన రాజు, మల్యాల రాజ్వీర్ పాల్గొన్నారు.

సిరిసిల్లలో ఘనంగా చిందు ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం

– రాజకీయ చైతన్యంతోనే చిందు కులానికి తగిన ప్రాతినిధ్యం.
– ప్రొఫెసర్ కాసిం.

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త సిరిసిల్ల పట్టణంలో చిందు హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం ధనుంజయ అధ్యక్షతన చిందు కుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2023 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిందు వర్గానికి చెందిన 22 మంది ప్రజాస్వామ్యంలో భాగస్వాములై వార్డు మెంబర్లుగా, ఉప సర్పంచులుగా గెలుపొందిన చారిత్రాత్మక విజయాన్ని గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ.. చిందు కులంలో రాజకీయ చైతన్యం నింపి, హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన అమరుడు గడ్డం దేవదాస్ సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నా, సామాజికంగా వెనుకబడిన చిందు వర్గం నుంచి 22 మంది గెలవడం నిజమైన ప్రజాస్వామ్య విజయమని కొనియాడారు.అయితే ఇప్పటికీ రాజ్యాంగ ఫలాలు, రిజర్వేషన్ ప్రయోజనాలు ఈ వర్గానికి పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వాలు చిందు వర్గానికి రాజకీయంగా నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ 57 ఉపకులాల జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం, తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి నాయకులు రాయల లక్ష్మీ నరసయ్య, తెలంగాణ టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, నాయకులు గజవెల్లి గణపతి, అంకం భాను తదితరులు పాల్గొని ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

సర్ రెండవవిడత శిక్షణ లో పాల్గొన్న గజ్జెలరాజు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లకు బుధవారం నిర్వహించిన సర్ రెండవ విడత శిక్షణ కార్యక్రమానికి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జలరాజు పాల్గొన్నారు.సర్ పక్రియలో ఓటర్ల జాబితా సవరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై బిఎల్ఓ లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,ప్రకృద్దీన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం అంతగానో కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 12వ వార్డు ధరూర్ క్యాంప్ శ్రీ కోదండ రామాలయం లో టిటిడి నిధులు 10 లక్షలతో నిర్మించిన భజన మందిరాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంతకుముందురామాలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగింది .ప్రజా సేవే భగవంతుని సేవ గా భావిస్తా...పట్టణంలో అన్ని ఆలయాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగింది.మన ధర్మాన్ని సంస్కృతిని మనం కాపాడుకోవాలి ఇతర మతాలను గౌరవించాలి.ఆలయాల్లో వి ఐ పి లకే సేవలు కాకుండా సాధారణ భక్తులకు ఆలయాల్లో ప్రాధాన్యత కల్పించడం కమిటి బాధ్యత అన్నారు.దైవారాధన ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుంది అని



అన్నారు.సర్వేజన సుఖినోభవంతు అనేది హిందూ ధర్మం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వాణి శ్రీనివాస్,కమిషనర్ సత్య ప్రణవ్ , డిసిసిఅధ్యక్షులు గజంగి నందయ్య, కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,కౌన్సిలర్ ప్రశాంత్ రావు,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్,ఆలయ చైర్మెన్ హరీష్, కమిటి సభ్యులు ,మాజీ ఆలయ చైర్మెన్ నరేష్ ,మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు,నాయకులు,భక్తులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డువార్డు సభలు

-జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఈ నెల 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామసభలు,వార్డుసభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2026 అక్టోబర్ 1ని అర్హత తేదీగా పరిగణిస్తూ చేపడుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ 2026లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టనున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ



భవనాల్లో గ్రామసభలు,పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల్లో వార్డుసభలు జరగనున్నాయి ఈ సభల్లో బూత్ స్థాయి అధికారులు, చునావ్ పాఠశాల సభ్యులు పాల్గొని ముసాయిదా ఓటరు జాబితాను చదివి వినిపిస్తారు.జాబితాలో పేరు లేని అర్హులను గుర్తించి నమోదు ప్రక్రియ చేపడతారు.2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత ఫారం6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. వివరాల్లో మార్పులు, సవరణల కోసం ఫారం8,అర్హత లేని పేర్లపై అభ్యంతరాల కోసం ఫారం7 సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.అర్హులైన పౌరులందరూ ఈ సభలకు హాజరై ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు కలెక్టరేట్ ముందు ఉద్యోగుల మహా ధర్నా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 27న జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల మహా ధర్నా నిర్వహించనున్నట్లు టీజీఈజేఏసీ జగిత్యాల జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి,జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు తెలిపారు.ఈ ధర్నా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు కొనసాగుతుందని వారు వెల్లడించారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు,ఎన్జన్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను విడుదల చేయడంతో పాటు, ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను నెలకు రెండు వేల కోట్ల రూపాయల చొప్పున చెల్లించాలని కోరారు.ఉద్యోగులకు హెల్త్ కార్డుల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,ఇతర పెండింగ్ సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని నాయకులు కోరారు.ఈ మహా ధర్నాను విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు,గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

లక్ష్మీపూర్ రైతు పరస్పర సహకార సంఘం అధ్యక్షుడిగా సంగేపు తిరుపతిరెడ్డి ఎన్నిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్షీ ్మపూర్ రైతు పరస్పర సహాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా సంగేపు తిరుపతిరెడ్డి ఎన్నికయ్యారు.సుమారు 10 గ్రామాల పరిధిలోని 578 మంది సభ్యులు కలిగిన ఈ సంఘం పాలకవర్గ ఎన్నికల్లో మొత్తం 472 ఓట్లు పోలయ్యాయి.మొత్తం 12 డైరెక్టర్ స్థానాలకు గాను 10 స్థానాలు ఏకగ్రీవం కాగా,అధ్యక్ష పదవితో పాటు మిగిలిన 2 డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో సంగేపు తిరుపతిరెడ్డికి 366 ఓట్లు రాగా, ఆయన సమీప అభ్యర్థి మల్లారెడ్డికి 104 ఓట్లు వచ్చాయి.విజయం అనంతరం నూతన అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రారంభంలో కొద్దిమంది సభ్యులతో మొదలైన ఈ సంఘం నేడు వందలాది మంది రైతులకు సేవలు అందిస్తూ విస్తరించిందన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఎరువుల విక్రయాలతో పాటు రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్న ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించేందుకు,వారి శ్రేయస్సు కోసం నూతన కార్యవర్గం అహర్నిశలు కృషి చేస్తుందని వెల్లడించారు.

నూర్ భాషా కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని వినతి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

నూర్ భాషా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా నూర్ భాషా కమిటీ ఆధ్వర్యంలో అడ్డూరి లక్ష్మణ్ గారికి వినతిపత్రం అందజేశారు. నూర్ భాషా సమాజానికి కమ్యూనిటీ హాల్ ఎంతో అవసరమని, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నూర్ భాషా కమిటీ అధ్యక్షుడు ఎం.డి. మహమ్మద్, వైస్ ప్రెసిడెంట్ ఖయ్యూం, జనరల్ సెక్రటరీ రాజ్ మహమ్మద్, గౌరవ అధ్యక్షుడు ఇబ్రహీం భాయ్, ముఖ్య సలహాదారు నసీరుద్దీన్, ముస్తఫా, ధర్మపురి మండల అధ్యక్షుడు రషీద్, గౌస్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ ఉప్పరిపేట్,హస్నాబాద్,చర్లపల్లి, చల్ గల్ గ్రామ శివారులో నెలకొని ఉన్న శ్రీ లక్ష్మీ ముద్దు వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,నాయకులు తాటిపర్తి రాంచంద్ర రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు జున్ను రాజేందర్,మల్లారెడ్డి,రమేష్ రావు, రాధకిషన్,నక్క జీవన్,ఆనంద్ రావు, సాగర్ రావు,జములాకర్ రావులతో పాటు పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామానికి చెందిన బత్తిని



మానస రాజకుమార్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమ వేడుకకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన బత్తిని మానస రాజకుమార్ దంపతులకు ప్రజాప్రతినిధులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు చీరను కానుకగా అందజేసి శుభం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,స్థానిక సర్పంచులు రవీనా మహేష్,రాధ మల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగన్న,గాదె శ్రీనివాస్, సత్యనారాయణ రావులతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సోదరభావమే ప్రవక్త మహమ్మద్ బోధనలు

-కలెక్టర్ చిత్రా మిశ్రా

-మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్,సీపీ

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే పవిత్రమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని తెలిపారు. ఆయన అందించిన సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. హజ్రత్ మహమ్మద్ ప్రవక్త జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొందుతూ పరస్పర సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. మతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో మెలగాలని, శాంతి, ఐక్యతను కాపాడుతూ దేశ అభివృద్ధి, పురోగతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. సమాజంలో ప్రేమ, కరుణ, సహనం, మానవతా విలువలను మరింతగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని నింపాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వారు

భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బీజేపీ కార్యకర్తలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండలం లోని వచ్చునూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త మద్దూరి చిరంజీవి గత నాలుగురోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు.కాగా చిరంజీవి కుటుంబానికి సహాయమందించాలనే ఉద్దేశ్యంతో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ మండల బీజేపీ గ్రూప్ ద్వారా సహాయంకోసం పెట్టిన మెసేజ్ ద్వారా మండలంలోని బీజేపీ కార్యకర్తలు కొంతమంది కలిసి ఉప్పులేటి జీవన్ ద్వారా సేకరించిన 16 వేల రూ. లను స్థానిక కార్యకర్తల సమక్షంలో ద్వారా మృతుని తండ్రి మొండయ్య కు బుధవారం అందించారు.తోటి కార్యకర్త మృతి చాలా భాదాకరంగా భావించి తమ వంతుగా అందించే సహాయం మృతుని కుటుంబానికి ఏదోరకంగా ఉపయోగపడ్తుందనే ఉద్దేశ్యంతో ఈ సహాయ కార్యక్రమం చేసినట్లు, ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు వీణవంక అంజయ్య, ఉప్పులేటి జీవన్, రాంహన్మాన్ నగర్ ఉప సర్పంచ్ అందే శేఖర్,బండి స్వామి,పింగళి అమర్ వర్ధన్ రెడ్డి, ఉప్పులేటి బాబు,ఉప్పులేటి చిరంజీవి, మద్దూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నెల దాటింది, విద్యుత్ ఏఈ భర్తీ ఎప్పుడు ?

-అధికారుల భర్తీ పై కాలయాపన ఎందుకు ?

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల కేంద్రంలో విద్యుత్ శాఖకు సంబంధించిన ఏఈ బదిలీ కాబడి నెల రోజులు దాటింది. అప్పటినుండి ఇందుర్తి సెక్షన్ ఏఈ కి ఇంచార్జి ఇచ్చి సదరు అధికారులు చేతులు దులుపుకున్నారు. మండలంలోని పదిహేడు గ్రామాలకు సంబంధించిఇద్దరు ఏఈలు పనిచేయాల్సి ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే పనిచేయడం వలన శాఖా పరమైన పనులు ముందుకు సాగడం లేదు. గత జూలై నెల లో చిగురుమామిడి ఏ ఈ బదిలీ అయిన విషయం విధితమే. గత నెల రోజుల నుండి ఒక్కరే ఏఈ రెండు సెక్షన్లు ఇందుర్తి, చిగురుమామిడి చూసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు రైతులు వాపోతున్నారు. బదిలీ స్థానంలో కొత్త ఏ ఈ నియమించకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఖాళీగా ఉన్న చిగురు మామిడి ఏఈ పోస్ట్ వెంటనే భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. అసలు ఎందుకు ఒక అధికారి బదిలీ అనంతరం మరొక అధికారి బదిలీపై నీలి నీడలు ఎందుకు కమ్ముకొంటున్నాయి, కారణం ఏమై ఉంటుందని మండల ప్రజలు గుసగుసలు పెడుతున్నారు.

ప్రశాంతంగా మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు

-సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణ

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:



కరీంనగర్‌లో మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన ఊరేగింపు ప్రశాంతంగా, వైభవంగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసారు. సీపీ గౌష్ ఆలం స్థానిక పోలీసు అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పర్యవేక్షించారు. నాఖా చౌరస్తా, తెలంగాణ చౌక్ వద్ద ముస్లిం మత పెద్దలను పూలమాలలతో సత్కరించి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఊరేగింపును ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ శాంతిభద్రతలు, పరమత సహనం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తోందని, నగరంలోని గంగా, జమునా తెహజీబ్‌కు ఈ వేడుకలు నిదర్శనమని సీపీ పేర్కొన్నారు. ఊరేగింపు మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు..

భారీ అన్నదాన కార్యక్రమం

-ముఖ్య అతిథిగా యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



నగరంలోని భగత్ నగర్, గోదాంగడ్డ ప్రాంతాలలో మిలాద్ ఉన్ నబీ పండగ వేడుకలు జైబూన్ యూత్ క్లబ్, ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లింలందరికీ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సర్వమత సమానత్వం వెల్లివిరిసే గడ్డ భరతభూమి అంటూ కొనియాడారు. హిందూ ముస్లిం సోదరులు అందరూ కలిసి ఉంది అన్ని పండగలు ఘనంగా జరుపుకోవడం గొప్పతనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జైబూన్ యూత్ క్లబ్ సభ్యులు హమీద్, అబ్దుల్ సుహాన్, తాహెర్, అయాన్, అజ్జు, అక్తర్, సమీర్, ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు వసీంఅక్రమ్, ఇమ్రాన్, అస్లాం, ఉస్మాన్, షేక్ ఇర్ఫాన్, షేక్ జిలాని, సాజిద్, సలీం, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

యశోదలో అధునాతన ఆర్థ్రోస్కోపీ సేవలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



అత్యాధునిక కీహోల్ శస్త్రచికిత్సలతో రోగులు త్వరగా కోలుకోవడానికి వీలవుతుందని యశోద హాస్పిటల్ సికింద్రాబాద్‌కు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ సుకేష్ రావు సంకినేని తెలిపారు. బుధవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన మాట్లాడారు...పెన్సిల్ పరిమాణంలో ఉండే ఆర్థ్రోస్కోప్ సహాయంతో షర్ట్ గుండీ కంటే చిన్న రంధ్రం ద్వారా కీళ్ల సమస్యలను ఖచ్చితంగా గుర్తించి చికిత్స చేస్తారన్నారు. పాత పద్ధతులతో పోలిస్తే ఈ విధానంలో పెద్ద కోతలు ఉండవు, కండరాలకు నష్టం జరగదన్నారు. నొప్పి తక్కువగా ఉంటుందనీ, ఇన్ఫెక్షన్ ముప్పు తగ్గుతుందన్నారు. భుజం కండరాలు చిరగడం, కీలు జారడం, మోకాలి లిగమెంట్లు దెబ్బతినడం వంటి సమస్యలకు ఈ సేవలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఆపరేషన్ జరిగిన రోజే రోగులు డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బొంబాయి స్కూల్‌లో ఆసారే ముబారక్ దర్శనం అనంతరం హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుండి ఉదయం 10 గంటలకు శాంతి ర్యాలీ ప్రారంభమైంది. మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా, ప్రధాన కార్యదర్శి గులాం రబ్బాని ఖాద్రి ఆధ్వర్యంలో సాగిన ఈ ర్యాలీ కరిముల్లాహ్ షా దర్గా వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం హిందూ, ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్‌ను కాపాడటంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని, ఆ మహనీయుడు చూపిన బాటలో నడిచి ప్రతి ఒక్కరూ జీవితాన్ని పునీతం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

-సర్పంచ్ మెరుగు కళావతి

మానకొండూర్, ప్రభాతవార్త:

మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శంషాబాద్ సర్పంచ్ మెరుగు కళావతి సంపత్ అన్నారు. బుధవారం మండలంలోని శంషాబాద్ గ్రామంలో ఈజీఎస్ రూ. 10 రూపాయలతో మహిళా సంఘం భవనం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ కళావతి సంపత్ పూజలు చేపట్టి భవన నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేసినట్లు తెలిపారు. మహిళా సంఘం భవనం నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దొల్ల సతీష్, పంచాయతీరాజ్ ఏఈ వెంకన్న, ఏపీఎం రాజేందర్, వార్డు సభ్యులు, సిఏలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.



కేరళ సాంప్రదాయాన్ని.. తలపించిన అయ్యప్ప స్వామి ఆలయాలు

భక్తిశ్రద్ధలతో ఓనం పూజలు

జమ్మికుంట/ హుజురాబాద్,ప్రభాతవార్త:

తెలుగు రాష్ట్రాలలో సంవత్సరంలో తొలి పర్వదినం ఉగాది పండుగను తెలుగు ప్రజలు ఎంత కన్నుల పండుగగా, భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా ఇంటిల్లిపాది వారి ఇండ్లను అలంకరించుకుని వారికి నచ్చిన దేవాలయాలకు వెళ్లి ఆ సంవత్సరం అంత తమ కుటుంబాలకు శుభం జరగాలని దేశం, రాష్ట్రం సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటారు. అందులో



భాగంగానే కేరళ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రజలు ఓనం పర్వదినాన్ని అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటారు. దేశ నలుమూలాల ఆయా రాష్ట్రాలలోఉపాధి, ఉద్యోగాలు చేసుకునే కేరళీయులు ఎక్కడున్న స్వరాష్ట్రాన్ని చేరుకుంటారు. బుధవారం ఓనం పర్వదినం కావడంతో తెలంగాణ రాష్ట్రంతో పాటు కరీంనగర్ జిల్లా పరిధిలోని వందలాది శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాలలో ఓనం వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంద కుంట, కమలాపూర్, శంకరపట్నం మండల కేంద్రాలలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాలను కేరళ సాంప్రదాయం ఉట్టిపడే విధంగా సర్వంగా సుందరంగా ఆలంకరించారు. ఆలయాలలోని ప్రధాన మూల విరాట్ అయ్యప్ప స్వామి విగ్రహాలకు అష్టదశ అభిషేకాలు కన్నుల పండుగగా నిర్వహించారు. అంతకుముందే



తెల్లవారుజామున మహాగణపతి హోమాలు నిర్వహించారు. జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, ప్రేమ్ శర్మల ఆధ్వర్యంలో ఆలయ పాలకవర్గం సకాల విధాల ఏర్పాట్లు చేయగా, ఓనం పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం, హుజురాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుండి పొటెత్తారు. ఈ పర్వదినాన బలిచక్రవర్తి భూలోకంపై తన పాదాలను మోపి భూప్రపంచం మీద మూడు కోట్ల జీవరాసులు సుభిక్షంగా సుఖ శాంతులతో జీవించడానికి అన్నపానీయాలు లభించడానికి ప్రజలు అయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో భువిపై తులతూగే విధంగా బలిచక్రవర్తి దీవెనలు ఇస్తాడని ప్రజల ప్రగాఢ విశ్వాసం. ప్రతియేట ఈ ప్రాంతంలో జరిగే ఓనం పూజలకంటే ఈ యేడు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో అన్ని అయ్యప్ప స్వామి ఆలయాలలో సమృద్ధిగా వర్షాలు కురవాలని పాడి పంటలతో దేశం, రాష్ట్రం తులతూగాలని, ఆ అయ్యప్ప స్వామిని భక్తులు శరణు వేడుకున్నారు.

దీక్షలు స్వీకరించిన స్వాములు.. శబరిమలై తరలివెళ్లారు.

ఓనంపండుగ సందర్భంగా 41 రోజులు ముందుగానే హుజురాబాద్ డివిజన్ పరిధిలోని 8 అయ్యప్ప స్వామి ఆలయాలలో వందలాది మంది అయ్యప్ప స్వాములు, గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షలు స్వీకరించి, ప్రత్యేక వ్రతాలు ఆచారించారు. ఈ సందర్భంగా జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో మాలలు ధరించిన అయ్యప్ప స్వాములకు 41రోజుల పాటు



ఘనంగా భిక్షలు కొనసాగించారు. 26న ఓనం పర్వదినం ఉండడంతో వందలాది మంది దీక్షలు స్వీకరించిన స్వాములు మూడు రోజులు ముందుగానే కేరళ రాష్ట్రంలోని పట్టంతిట్టం జిల్లా శబరిమలై సన్నిదానానికి తరలివెళ్లారు. ఓనం సందర్భంగా హుజురాబాద్ డివిజన్ పరిధిలో పలు కళాశాలలు, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న కేరళ టీచర్లు ఓనం పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాసంస్థల్లో కేరళ సాంప్రదాయం ప్రకారం పుష్పాలతో చక్రాన్ని అలంకరించి, 8 దీపాలు వెలిగించి, కేరళ సాంప్రదాయం ప్రకారం తెల్లటి వస్త్రాలను ధరించారు. వారి వస్త్రాధరణ చూపరులను ఎంతగానో ఆకర్షించాయి.

ఆర్ఎఎంపి పథకం కింద మార్కెట్,ఆర్థిక అవకాశాలపై అవగాహన

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:

జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆర్ఎఎంపి పథకం కింద మార్కెట్, ఆర్థిక అంశంపై వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు,సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల ప్రతినిధులు, గ్రామీణ వ్యాపారవేత్తలకు మార్కెట్ అవకాశాలు, ఆర్థిక వనరులు,రుణ సదుపాయాలు వ్యాపారాభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమల రంగానికి సంబంధించిన సంస్థలు, బ్యాంకింగ్ ఆర్థిక సహాయ అవకాశాలపై నిపుణులు వివరించారు.చిన్న వ్యాపారాలను స్థాపించడం,ఉన్న వ్యాపారాలను విస్తరించడం, మార్కెట్‌కు అనుసంధానం కావడం, ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై సూచనలు అందించారు. అలాగే వ్యవసాయ వ్యర్థాలను విలువైన ఉత్పత్తులు గా మార్చే బయోచార్ తయారీ, వినియోగం గురించి కూడా అవగాహన కల్పించారు.బయోమాస్‌ను నియంత్రిత పరిస్థితుల్లో పైరోలిసిస్ ప్రక్రియ ద్వారా బయోచార్‌గా మార్చడం, దాని ద్వారా నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం, నేల నాణ్యతను మెరుగుపరచడం వంటి అంశాలను



వివరించారు.బయోచార్‌ను సాయిల్ అమెండ్మెంట్ గా వినియోగించడం, నేల పరిస్థితులకు అనుగుణంగా ఉపయోగించడం,వ్యవసాయంలో దాని ప్రయోజనాలను పెంచడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. రైతులు, గ్రామీణ యువత వ్యవసాయ ఆధారిత ఉపాధి విలువ ఆధారిత ఉత్పత్తుల వైపు దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులు గ్రామీణ వ్యాపార వేత్తలకు మార్కెట్ అవకాశాలు, ఆర్థిక సహాయం, సాంకేతిక పరిజ్ఞానం విలువ ఆధారిత వ్యాపారాలపై ఉపయోగకరమైన సమాచారం అందింది. కార్యక్రమంలో డాక్టర్ ఆరిఫ్ ఖాన్ (రిటైర్డ్ ప్రొఫెసర్) కెవికె హెడ్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు,కెవికె శాస్త్రవేత్తలు, పకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమా క్లెయిమ్ చెక్కు అందజేసిన సీనియర్ బ్రాంచ్ మేనేజర్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఇటీవల ధర్మారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ సలీం ప్రమాదవశాత్తు మరణించగా అతని పేరున చేసిన ఎల్ఐసి జీవన్ లాబ్ పాలసీ చేసిన పది రోజులకే ప్రమాదం జరగడంతో క్లెయిమ్ చేసి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును బుధవారం ఎల్ఐసి ఏజెంట్ పొనగంటి రాజు ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ శ్రీధర్ సలీం భార్యకు అందజేశారు.ఈ సందర్భంగా ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ ఎల్ఐసి అంటే నమ్మకం నమ్మకాన్ని మరోసారి నిరూపించుకున్న సంఘటన గా దీన్ని చెప్పుకోవచ్చునని అన్నారు.



కాబట్టి ప్రజలారా ప్రతి ఒక్కరు ఎల్ఐసి పాలసీ చేసి మీ యొక్క కుటుంబానికి భరోసాగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లు సమ్మారావు, సఫియా భాను తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వొడితల ప్రణవ్

కమలాపూర్,ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ద్వారా పేదవాడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించి వారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు.రెండవ విడతలో మరిన్ని ఇళ్లు కేటాయించి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కమలాపూర్ మండల అధ్యక్షుడు, భీంపల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్, మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోళి, రమేష్, నవీన్, మనీష్, రాజు తదితర కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వీణవంక, ప్రభాతవార్త:



వీణవంక మండల కేంద్రానికి చెందిన వేణు రవీందర్ మంగళవారం గుండెపోటుతో మరణించగా,తమ నాయకుల ద్వారా సమాచారమందుకొన్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం మృతుని ఇంటికి చేరుకొని, కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలు తెలుసుకొని,ప్రగాఢ సానుభూతినీ తెలిపారు.ఆయన వెంట రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి,గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్, వార్డు సభ్యులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న దాసరి సుజాత భర్త రామ్మూర్తి ఆత్మహత్య చేసుకొని చనిపోగా వారి కుటుంబానికి పాఠశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం బుధవారం 6000 రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధనుంజయ్ మాట్లాడుతూ భవిష్యత్తులో సుజాత మేడం కి మా ఉపాధ్యాయ బృందం ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సమ్మయ్య, శేఖర్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

బూతులో ఓటు.. మనదే కావాలి

ఎస్ఐఆర్2పై కాంగ్రెస్ శ్రేణులకు శిక్షణ
అర్హుల ఓట్ల తొలగింపునకు తావివ్వొద్దు
జాబితాలో తప్పులుంటే గుర్తించి సరిదిద్దాలి
బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి
రామగుండం ఏం ఎల్ ఏ రాజ్ఠాకూర్

గోదావరిఖని,ప్రభాత వార్త:



ఓటర్ల జాబితా సవరణలో ప్రతి బూత్‌లో అర్హులైన ఓటర్ల పేర్లు ఉండేలా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ఠాకూర్ సూచించారు. “మన బూతులో మన ఓట్లను కాపాడుకుందాం” అని పిలుపునిచ్చారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ రెండో దశపై బుధవారం గోదావరిఖనిలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులు, బూత్ స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా పరిశీలించాలని సూచించారు. మరణించిన వారు, అర్హత లేనివారి పేర్లను నిబంధనల ప్రకారం గుర్తించి సవరణలు చేపట్టాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియపై అవగాహన కల్పించాలని చెప్పారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఎస్ఐఆర్2పై అందిస్తున్న మార్గదర్శకాలను బూత్ స్థాయి ప్రతినిధులు పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో బాధ్యతగా వ్యవహరిస్తూ జాబితా సవరణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపట్టాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో దీపక్ రాథోడ్, ప్రభాకర్‌రెడ్డి, ఫహీం తదితరులు పాల్గొన్నారు. నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రతిభకు పదును పెట్టేలా ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో కోచ్ బొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్ఆర్ టేబుల్ టెన్నిస్, చెస్ స్పోర్ట్స్ అకాడమీని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ తో కలిసి అకాడమీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచి, ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. సుల్తానాబాద్ లో టేబుల్ టెన్నిస్, చెస్ క్రీడకు ప్రత్యేకంగా అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా స్థానిక విద్యార్థులు, యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ లభించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ మాట్లాడుతూ.. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు అకాడమీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలతోపాటు విద్యలోనూ రాణించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. అకాడమీని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్యాల రవీందర్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోడం అజయ్, మున్సిపల్ కౌన్సిలర్లు వర ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్, గరిగే శ్రీనివాస్ నీరుకుళ్ల సర్పంచ్ సతీష్, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్‌శెట్టి తిరుపతి, పీఈటీ కార్యదర్శి దాసరి రమేష్, కుమార్, కిషోర్, జగిత్యాల టేబుల్ టెన్నిస్ కోచ్ శ్రీకాంత్, కరీంనగర్ టేబుల్ టెన్నిస్ కోచ్ గౌతమ్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఇక్బాల్, కోశాధికారి గోపీకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్, వెంకటేష్, శేఖర్, విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపిక పోటీలు

జూలపల్లి,ప్రభాతవార్త:

తేదీ 01/ 09 /2026 మంగళవారం రోజున బాలికలకు కోకో, వాలీబాల్, కబడ్డీ అథ్లెటిక్స్, 02/ 09/ 2026 బుధవారము రోజున బాలురకు కోకో, వాలీబాల్,కబడ్డీ అథ్లెటిక్స్ లలో ఎంపిక పోటీలను జూలపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల మైదానంలో లక్ష్మ ణ్ ఎంఈఓ ఆధ్వర్యంలో ఉదయము 9:30 నిమిషాలకు నిర్వహించబడును. ప్రతి పాఠశాల నుండి అండర్ 14సం,, 17సం,, విభాగంలో ప్రతి గేములో బెస్ట్ ఫోర్ మెంబర్స్ , అథ్లెటిక్ లో ప్రతి ఈవెంట్లో ఇద్దరు చొప్పున మాత్రమే పాల్గొనాలి పాల్గొనే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్స్,జనన ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలి.అండర్ 14 సం,, గ్రూప్ 01012013 తర్వాత జన్మించి ఆరవ తరగతి నుండి 12వ తరగతి లోపు చదువుతూ ఉండాలి.అండర్ 17 సం,, గ్రూప్ 01 01 2010 తరువాత జన్మించి ఆరు నుంచి 12వ తరగతి చదువుతూ ఉండాలి.ఎవరైనా ఏదేని ఒక గ్రూప్ నుండే పార్టిసిపేషన్ చేయాలి. మిగతా వివరాల కొరకై దాసరి రమేష్ పిఈటి జెడ్ పి హెచ్ ఎస్ తేలుకుంట 9490674874, మహేందర్ పిడి జెడ్ పి హెచ్ ఎస్ 8179840265, వడ్కపూర్ శ్రీనివాస్ పిడి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ జూలపల్లి 8897654236 లను సంప్రదించగలరు.

పెద్దపల్లి వార్త

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

అంతర్గాం, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని అందరూ విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. బుధవారం అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి వద్ద గల అర్బన్ ఫార్క్ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు తో కలిసి మొక్కలు నాటి ఈ మేరకు మాట్లాడారు. మొక్కలు విరివిగా నాటడం వలన పచ్చదనం తో ఆహ్లాదకరమైన వాతావరణం పాటు వాతావరణ సమతుల్యత ఏర్పడు తుందని పేర్కొన్నారు.భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లల్లో, వ్యవసాయ క్షేత్రాల వద్ద పెద్ద మొత్తం లో మొక్కలు నాటి సంరక్షి ంచాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో అటవీ శాఖ రేంజర్ సతీష్, సారెధార్ లు కొమురయ్య, రహ్మతుల్లా ఖాన్, అటవీ శాఖ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఏబీసీ శ్రీనివాస్ రెడ్డి, సంఘనవేణి శేఖర్,జక్కుల నారాయణ,కుందనపల్లి ఉప సర్పంచ్ మేకల విద్య, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు భరోసా కల్పించడమే తెలంగాణ రక్షణ సేన లక్ష్యం

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సిరవేన స్వప్న

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజలకు భరోసా, రక్షణ కల్పించడమే తెలంగాణ రక్షణ సేన లక్ష్యమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సిరవేన స్వప్న అన్నారు. బుధవారం రోజున తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు పెద్దపల్లిలో ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్ చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్ తో కలిసి సిరవేన స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్, బస్టాండ్, వ్యాన్ అసోసియేషన్ మరియు మానసిక వికలాంగుల స్ఫూర్తి కేంద్రంలోని విద్యార్థులకు, సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఆడబిడ్డగా ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతి ఊరిలో అన్నా నీకు నేనున్నా అనే ఆత్మీయతను చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంగోని శంకర్ గౌడ్, సిరిపురం శారదా, దాసరి సౌమ్య, మల్యాల కరుణాకర్, బొడిగె మహేష్, ఎంచెర్ల స్వామి పాల్గొన్నారు.



ఒప్పందానికి ముందే 25 శాతం మధ్యంతర ఉపశమనం

కార్మికులకు నష్టం కలిగిస్తున్న 11వ వేతన ఒప్పందం జాప్యం
పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి
సింగరేణి లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా ఇవ్వాలి
కాంట్రాక్టు కార్మికులకు 10 శాతం లాభాల వాటా చెల్లించాలి

గోదావరిఖని,ప్రభాతవార్త:కోల్ ఇండియా యాజమాన్యం 12వ వేతన ఒప్పందం అమలుకు ముందుగానే బొగ్గు గని కార్మికులకు 25 శాతం మధ్యంతర ఉపశమనం (ఇంటీరియం రిలీఫ్) ప్రకటించాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. 11వ వేతన ఒప్పందంపై స్పష్టత లేకపోవడంతో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.కోల్ ఇండియాలో ఇప్పటికే జేబీసీసీఐ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. వేతన ఒప్పందం పూర్తయ్యే వరకు కార్మికులకు 25 శాతం మధ్యంతర ఉపశమనం అందించాలని, గతంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను సైతం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ ఆర్జించిన నికర లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా ఇవ్వాలని రియాజ్ అహ్మద్ కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా సంస్థ లాభాల్లో 10 శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమతో సంస్థ లాభాలు ఆర్జిస్తున్నందున లాభాల్లో వారికి తగిన వాటా కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడు తున్నామని తెలిపారు. వేతన ఒప్పందం, బకాయిల చెల్లింపు, లాభాల వాటా తదితర డిమాండ్లపై యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు ఆరెల్లి పోశం, బండారి రాజలింగం, దేగల వరప్రసాదరావు (సీహెచ్‌పీ ఫిట్ కార్యదర్శి), నాగేందర్ (వర్క్‌షాప్ ఫిట్ కార్యదర్శి), చీరాల రాజేష్, దొంత మల్ల నరసయ్య, కొమరయ్య, రామచందర్ (ఫిట్ కార్యదర్శి), గట్టు స్వామి, తిరుపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



యువతకు అక్షరమే ఆయుధం కావాలి : అక్షరం కోసమే జ్ఞాన సమ్మేళనం

– సకొంకటి శేఖర్ స్వేరో

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో స్వేరో చొప్పదండి పట్టణ అధ్యక్షులు కొత్తూరి శ్రవణ్ స్వేరో ఆధ్వర్యంలో స్వేరో జ్ఞాన సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమ జరిగింది ఆగస్టు 30వ తేదీన గంగధార మండలంలో జరగబోయే స్వేరో జ్ఞాన సంమ్మేళనం పోస్టర్ ని కొంకటి శేఖర్. 7వ వార్డ్ కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ మహేష్ తో కల్సి గురువారం జ్ఞాన సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ ్నసద్బర్భగా కొంకటి శేఖర్ మాట్లాడుతూ స్వేరో జ్ఞాన సమ్మేళనం కార్యక్రమం ద్వారా దేశంలో, సమాజంలో మార్పు రావాలంటే ప్రధానంగా అక్షరం,ఆరోగ్యం,ఆర్థికం అనే మూడు రంగాలు బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ మూడింటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, చైతన్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ నెల 30న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండల కేంద్రంలో ఈ మహాసభను నిర్వహించనున్నట్లు



తెలిపారు.ఈ జ్ఞాన సమ్మేళన సభలో స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని వెల్లడించారు.ఈ బహిరంగ సభకు విద్యార్థులు,యువజన సంఘాలు, శ్రేయోభిలాసులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అరవింద్, పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్, నాయకులు పెద్దెల్లి అనిల్, స్వేరోస్ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఉదయ్, ఎస్ డి సి ఇంచార్జ్ కల్లేపల్లి రిషి, బి ఆర్ ఎస్ నాయకులు దికొండ సాగర్, లింగంపెల్లి శ్రీనివాస్,వడ్లూరి మహేష్, కార్తీక్, శ్రీనివాస్,కొత్తూరి సాత్విక్, జంగ శ్విన్, లిఖిత్, సాయి పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మదర్ తెరిసా సేవలు వెల కట్టలేనివి

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్ అధ్వర్యంలో గురువారం మధర్ థెరిస్సా జయంతి సందర్భంగాశ్రీరామ టాకీస్ దగ్గలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో లయన్ మామిడి రాజేష్ పవార్ సౌజన్యంతో అంగన్ వాడీ కేంద్రానికి ఫ్యాన్ పిల్లలకు పలుకలు, చేర్స్, నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చేర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్, డిస్ట్రిక్ క్యాబినేట్ ట్రెజరర్ కొల్లూరి ఆనందం మాట్లాడుతూ మధర్ థెరిస్సా కుష్టలకు, నిరుపేద రోగులకు చేసిన సేవలను కొనియాడారు. కౌన్సిలర్స్ గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్ లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు చిన్నదే ఐన చాలా ప్రేమతో చేస్తారని



కొనియాడారు.ఈ కార్యక్రమం లో క్లబ్ సెక్రటరీ దూస రాము, లయన్స్ డిస్ట్రిక్ మైక్రో మెంబర్స్ పెద్ది లక్ష్మికాంతం, మహేశుని మల్లేశం,కొల్లూరి జితేందర్, తొడుపునూరి సత్యనారాయణ, తాటికొండ శ్రీనివాస్,చింతల రవి, కొడూరి క్రిష్ణమూర్తి, యెన్నం మనోహర్, తాల్లపెల్లి చత్రపతి, అంగన్ వాడీ నిర్వహకులు పిట్టల నరేష్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

మల్యాల లో కోదండ రామాలయం నిర్మాణానికి భూమి పూజ

పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన శ్రీ కోదండరామ ఆలయ నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణలు, పూర్ణ



కుంభం తో భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మల్యాల లో స్థానికులు ఆధ్వర్యం లో చేపడుతున్నా శ్రీరామ మందిర నిర్మాణం కు తన వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు, కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఎల్లాల జనార్దన్ రెడ్డి తోపాటు కమిటీ సభ్యులు, స్థానిక సర్పంచ్ బొట్ల జయ, ఉప సర్పంచ్ వినయ్, ముత్యంపేట, ఓబులాపూర్, సర్వాపూర్, గుడి పేట, సర్పంచ్లు ఆదిరెడ్డి, గ్యాదం కుమార్, హనుమంతు, ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డి,ఈవో శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మల్యాల, నూక పల్లి ,పోతారం సింగిల్ విండో చైర్మన్ లు రామలింగా రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, కొల్లూరిగంగాధర్, యువజన కాంగ్రెస్ నాయకులు శనిగరం తిరుపతి, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు,

ఎస్ ఎస్ ఈవెంట్స్ షాప్ ప్రారంభించిన సర్పంచ్ మ్యాకమల్ల తిరుమలవెంకటేష్..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ ఆవరణంలో అంబాల వంశీ, గంగారపు వేణు సారథ్యంలో ఎస్ ఎస్ ఈవెంట్స్ ఖి డి. జె సౌండ్స్, డెకరేషన్ , టెంట్‌హౌజ్ ను బుధవారం మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమలవెంకటేష్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ హుజూరాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లీ మోగిలయ్య, జర్నలిస్ట్ అంబాల శ్రీరామ్, వార్డు సభ్యులు గంగారపు సాయి రామ్, బోనగాని సురేష్, మాజీ ఉప సర్పంచ్, పోషిణి సత్యం, పోషాలు, గంగారపు ఐలయ్య, అప్పాలు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వృద్ధురాలు మృతి

సర్పంచ్ నివాళి

కమలాపూర్: ప్రభాత వార్త.



కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన లోకిని సమ్మక్క (68) గుండెపోటుతో మృతి చెందింది. బుధవారం ఉదయం 9 గంటల సమయంలో ఇంటి పనులు చేస్తుండగా హఠాత్తుగా గుండె పోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను ప్రైవేట్ వాహనంలో హనుమకొండ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండ గా మార్గమధ్యలోనే మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామస్థులు, బంధువులు కూడా ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.

చొప్పదండి వార్త



ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి

– రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు వారి ఇంటి పరిసరాల్లో ఒక మొక్కను తప్పనిసరిగా నాటాలని, అప్పుడే పచ్చదనాన్ని పెంచడంతోపాటు వాతావరణం లోని పరిరక్షించిన వాళ్ళం అవుతామని రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రేవెల్లి గ్రామంలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం ప్రజల సమక్షంలో జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలను నాటారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం పెరుగుతుండడంతో, ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు కురవడం లేదని, ఈ పరిస్థితుల్లో మొక్కలను నాటి చెట్లను పెంచాల్సిన బాధ్యత మనందరి బాధ్యత అని అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగాజమున ఉప సర్పంచ్ అంజయ్య వార్డు సభ్యులు పల్లపు కుమార్ శ్యామల లావణ్య శైలజ ఫీల్డ్ అసిస్టెంట్ కరుణాకర్ సిఎ భాగ్యగ్య జంగిరామా ఉప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి

– మల్యాల తహసిల్దార్ శ్రీనివాస్

మల్యాల, ప్రభాతవార్త :

ఈనెల 27న మండలంలోని గ్రామాలలో పోలింగ్ కేంద్రాల పరిధిలో



గ్రామసభలతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటర్ నమోదు కు అవకాశం కల్పించినట్లు మల్యాల మండలం తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు, ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ 2026 లో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు, ఎన్నికల పాఠశాల సభ్యులు పాల్గొంటారని, ఈ సందర్భంగా ముసాయిదా ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల పేర్లను బిఎల్ఓలు అందరికీ చదివి వినిపిస్తారని, జాబితాలో పేరు నమోదు కాకుండా మిగిలిపోయిన అర్హులైన భారతీయ పౌరులను గుర్తిస్తారని పేర్కొన్నారు, 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు నిర్ణీత ఫ్నా 6 డిక్లరేషన్, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యే సత్యంను ఘనంగా సన్మానించిన గౌడ కులస్తులు

రామడుగు,ప్రభాతవార్త:



చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యంను రామడుగు గ్రామ గౌడ సంఘం కులస్తులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఈ సందర్భంగా గౌడ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేతో సంఘానికి సంబంధించిన పలు అభివృద్ధి విషయాలపై చర్చించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు సంఘం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గోనెపల్లి రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు అనుపురం రాజయ్య గౌడ్, సభ్యులు పూరెల్ల తిరుపతి గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్, గుర్రం శ్రీకాంత్ గౌడ్, పూరెల్ల మనోజ్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పూరెల్ల రవి గౌడ్, అనుపురం పరుశరాములు గౌడ్, అనుపుర శ్రీనివాస్ గౌడ్, పూరెల్ల హరీష్ గౌడ్, గోనెపల్లి దినేష్ గౌడ్, అనుపురం రాజేశం గౌడ్, అనుపురం అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోశాల సంరక్షణ చర్యలు మరింత పటిష్టం

- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడ రాజన్న ఆలయ గోశాల సందర్శన, సమీక్ష

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు సమర్పిస్తున్న కోడెలు, ఆవుల సంరక్షణ కోసం గోశాలను మరింత పటిష్టం చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాజన్న ఆలయ గోశాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఇటీవల 5 కోడెలు మృతి చెందిన ఘటనపై గోశాల నిర్వాహకులు, దేవాదాయ శాఖ అధికారులు, పశువైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులు రాజన్నకు మొక్కు చెల్లించే ఉద్దేశంతో పాలు మరవని చిన్న కోడెలను సమర్పించకుండా కనీసం ఏడాది వయసు వచ్చిన తర్వాత సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. గోశాలకు కొత్తగా వచ్చే కోడెలను 15 రోజుల పాటు క్వారంటైన్ లో ఉంచి, వయసు ఆధారంగా గ్రేడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో గోశాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇటీవల జరిగిన కోడెల మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని, అధికారుల నిరక్ష్యం తేలితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధునిక పద్ధతుల్లో నూతన గోశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 40 ఎకరాల స్థలాన్ని సేకరించి క్యాబినెట్ ఆమోదం పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, పశువైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రవక్త బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శం

పట్టణ ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రమ్

వేములవాడలో ముస్లిం సోదరుల భారీ ర్యాలీ

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, కరుణ, సౌభ్రాతృత్వం ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయమని పట్టణ ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రమ్ తెలిపారు.బుధవారం వేములవాడ పట్టణంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా తిప్పాపూర్ వంతెన నుండి కోరుట్ల బస్టాండ్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అక్రమ్ మాట్లాడుతూ వేములవాడ నగరం గంగా జమునా తహజీబ్ కు ప్రతీకగా నిలుస్తోందని, హిందూముస్లింలు ఎల్లప్పుడూ సోదరభావంతో కలిసిమెలిసి ఉంటారని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఐక్యమత్యాన్ని కొనసాగించాలని కోరారు. మత పెద్దలు మాట్లాడుతూ ప్రవక్త చూపిన సన్మార్గంలో నడుస్తూ విశ్వశాంతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు,పట్టణ సీఐ వీరప్రసాద్ పర్యవేక్షణలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పీర్ మొహమ్మద్, మసీద్ కమిటీ అధ్యక్షులు నవాబ్ ఖాన్, గౌస్ ఉద్దీన్,మహమ్మద్ ఖయ్యామ్, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ఘనంగా ఓనం పండుగ వేడుకలు

చందుర్తి ,ప్రభాతవార్త :



ఆర్మీక్యాంప్ హైదరాబాద్ లో ఓనం పండుగ వేడుకలను ఆర్మీ కుటుంబాల ఆధ్వర్యంలో, ఆనందోత్సాహాల మధ్య బుధవారం ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, మహారాష్ట్రతో పాటు ఉత్తర భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఆర్మీ కుటుంబాలు వేడుకల్లో ఆప్యాయంగా పాల్గొని భిన్నత్వంలో ఏకత్వం అనే భారతీయ సంస్కృతి స్ఫూర్తిని చాటిచెప్పయని ఆర్మీ అధికారి. మై గిఫ్ట్ రథసారధి. ప్రముఖ కవి డాక్టర్ పేరక రాజు తెలిపారు కేరళ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే ప్రముఖ పంటల పండుగ ఓనం. మహాబలి చక్రవర్తి తన ప్రజలను దర్శించేందుకు వచ్చే పవిత్ర సందర్భంగా ఈ పండుగను జరుపుకుంటారని విశ్వసిస్తారు.ఓనం సందర్భంగా రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన పూకళం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాత్మకంగా అలంకరించిన పూల ముగ్గులు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి.ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేసిన ఓనం సద్య ప్రత్యేక విందులో 27 రకాల రుచికరమైన వంటకాలను ఆర్మీ అధికారులు, జవాన్లు, వారి కుటుంబ సభ్యులు ఆప్యాయ వాతావరణంలో కలిసి ఆస్వాదించారు. వివిధ ప్రాంతాలు, భాషలు, సంస్కృతులకు చెందిన కుటుంబాలు ఒకే వేదికపై పండుగ ఆనందాన్ని పంచుకోవడం విశేషంగా నిలిచింది. వేడుకల్లో ప్రముఖ కవి, ఆర్మీ అధికారి, బహుభాషావేత్త డా. పెరుక రాజుతో పాటు ఆర్మీ అధికారులు,జవాన్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.దేశంలోని భిన్న సంస్కృతులను గౌరవిస్తూ ఒకే కుటుంబంలా పండుగను జరుపుకోవడం ద్వారా జాతీయ సమైక్యత,సోదరభావం,భిన్నత్వంలో ఏకత్వం అనే సందేశాన్ని చాటిచెప్పారు. ప్రేమ, ఐక్యత, సమానత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఓనం వేడుకలు ఆర్మీ కుటుంబాల మధ్య ఆత్మీయతను మరింత బలోపేతం చేస్తాయని రాజు తెలిపారు.

ఊరు ఒక్కటే..పేర్లు మూడు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న కట్ట లింగంపేట వాసులు

గ్రామపంచాయతీలో కట్ట లింగంపేట, పాఠశాలలో కట్ట కొమ్ము పల్లె

- విద్యుత్ శాఖలో చెరువుకుంటపల్లి

చందుర్తి, ప్రభాతవార్త:



చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామానికి మూడు పేర్లు ఉండడంతో గ్రామ ప్రజలు వివిధ పనుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామానికి అసలు పేరు కట్ట లింగంపేట అని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కట్ట కొమ్ము పల్లె. విద్యుత్ శాఖ కార్యాలయంలో చెరువుకుంటపల్లి అని రికార్డులో నమోదయింది. ఏదైనా ప్రభుత్వ పని కోసం వెళ్లాలంటే ఒక్కొక్క సర్టిఫికెట్ పై ఒక్కొక్క పేరు ఉండడంతో అధికారికంగా గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.





గ్రామపంచాయతీ పేరు కట్ట లింగంపేట కావడంతో పాఠశాల. విద్యుత్ శాఖ రికార్డులో కట్ట లింగంపేట ని సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఒకే గ్రామానికి మూడు పేర్లు ఉండటంతో తరచు ఇబ్బందులు తలెత్తడంతో గత 15 సంవత్సరాల నుండి ప్రయత్నం చేసిన ఫలించడం లేదని గ్రామస్తులు తెలిపారు. రెవెన్యూ కార్యాలయానికి. మండల పరిషత్. ఉన్నత చదువుల కోసం వెళ్ళినప్పుడు ఊరు పేర్లు వేరు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళతాం సర్పంచి అవారు రమేష్ చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామానికి మూడు పేర్లు ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్న మాట వాస్తవమేనని. ఈ విషయాన్ని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

వేములవాడ వార్త

పశువుల పాకగా మారిన ప్రాథమిక పాఠశాల

పట్టించుకున్న వారే లేరు

బోయినపల్లి, ప్రభాతవార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల పశువుల పాకగా మారినది అని ప్రైవేటు పాఠశాలలకి విద్యార్థులు వెళ్లడం వలన కొద్ది రోజుల క్రితం పాఠశాల మూత పడినది పాఠశాల నిరుపయోగంగా ఉండడం వల్ల పశువుల పాక గా మార్చేశారు. అంతేకాకుండా రాత్రిపూట ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి,ప్రభాతవార్త:



ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి మండలం మూడపల్లి సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు బుధవారం ప్రతిమ వైద్య సిబ్బంది తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచితంగా బస్సును ఏర్పాటు చేసి 25 మందిని వైద్య పరీక్షలు చేసేందుకు గాను ప్రతిమ వైద్య సిబ్బంది తీసుకెళ్లారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతిమ వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన గల్ఫ్ కార్మికుడు బొల్లె ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని గల్ఫ్ మిత్రులు ఆదుకున్నారు.కోనరావుపేట గల్ఫ్ మిత్రులు, సౌదీ అరేబియా టీం కలిసి ప్రశాంత్ కుటుంబానికి రూ.93,000 ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన గల్ఫ్ మిత్రులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిని శ్రీనివాస్ మార్గం అశోక్, దుర్గ రవి, గొట్టే భూపతి, గొట్టే దాము, గొర్రె నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో అమలులో ఉన్న ఎల్ 1, ఎల్ 2, విధానం కారణంగా ఓ.బి, అండర్ గ్రౌండ్ సివిల్ పనులలో, పరికరాల పని ముట్లలో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయని, ప్రస్తుత ఎల్ 1, ఎల్ 2, పూర్తిగా పునఃసమీక్షించి, నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా అమలు చేయడం, సింగరేణి వ్యాప్తంగా ఒకరి క్వార్టర్ లో మరొకరు ఉంటున్నారని అన్ని క్వార్టర్లను క్రమబద్రికరించి ఎవరైతే క్వార్టర్లో ఉంటున్నారో వారికి పర్మనెంట్ చేయడం, ఐ ఈ డి లెక్కల ప్రకారం అడ్డలా లాంగ్వాల్ గనిలో అదనంగా ఉన్న ఎలక్ట్రిషన్, ఫిట్టర్ లను, ఘనంగా ఉన్న సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఓ సి పి 1, ఓసిపి2 లకు బదిలీ చేయడం, సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ నిర్మించి చాలా కాలం అవుతున్న కారణంగా తరచూ మరమ్మత్తులు అవుతున్నాయి కాబట్టి సివిల్ విభాగం కు తగినంత మాన్ పవర్ ను ఇచ్చి క్వార్టర్ల మరమ్మత్తులను సకాలంలో చేపట్టేలా చర్యలను తీసుకోవడం, ఓసిపి1 ఎస్ అండ్ డి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ద్విచక్ర వాహన పార్కింగ్ కోసం షెడ్డు ను నిర్మించడం, ఆర్ జి త్రీ, ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అర్జీ 2 ఏరియా లోనీ ఉద్యోగులతో సమానంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో అవకాశం కల్పించడం, ఇష్టం లేని పదోన్నతి వద్దని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని పదోన్నతి రద్దుచేసి వారిని యధా ప్రకారం వారి డెసిగ్నేషన్ లలో కొనసాగించడం, ఓసిపి1 ఉత్పత్తి, రోజువారి కార్యకలాపాలకు అవసరమైన స్థాయిలో డోజర్ లను అందుబాటులో ఉంచడం, వర్షపు నీరు నిలవడం వల్ల సిహెచ్పీ కాంట గేట్ ప్రాజెక్ట్ ఆఫీస్ గేటు వరకు గల రహదారి, కాంపౌండ్ ఫెన్సింగ్ వెంబడి ఉన్న సైడ్ డ్రెయిన్ క్లియర్ చేయడం, వర్షపు నీరు సక్రమంగా వెళ్లి పోయేలా చర్యలు తీసుకోవడం, సెంటినరీ కాలనీలో కోతులు, వీధి కుక్కలు, పందుల బెడద విపరీతంగా పెరిగిందని కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి నియంత్రణకు తక్షణ, శాశ్వత చర్యలు తీసుకోవడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జి.తిరుపతి, కె.సాయికృష్ణ, ఎన్.శ్రీనివాస రావు, ఎస్వో టుజియం యం.రామ్మోహన్,ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.జనార్ధన్, జి.శంకర్, ఐ ఇ డిజిఎం బి.టి. మురళీకృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్, సిహెచ్పి డిజియం జి.శ్రీనివాస్, ఐ టి డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ ఆలయంలో 10వ వార్షికోత్సవ వేడుకలు

హాజరైన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరీకాలనీ లో శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన మైసమ్మ దేవాలయ 10వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్-సునీత దంపతులు, పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ను శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ ప్రతినిధులు డప్పుల వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. తొట్ల తిరుపతి యాదవ్-సునీత దంపతులు, సర్పంచ్ చిందం మహేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మట్ట రాజకుమార్, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, నాయకులు బర్ల శ్రీకాంత్.సదానందం, సది శ్రీను, కుంట చక్రి, రామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ ప్రతినిధులు ఒరె సురేష్, ఒరె సదయ్య, అల్వాల వెంకన్న, అల్వాల తిరుపతి, బనుక అంజయ్య, బత్తిని ఐలయ్య, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో కేంద్రంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఇనిగంటి రామారావు, అంబీరు శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్, కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, లల్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే కు కీలక మైన పదవులు

ఐసిడిఎస్ స్టేట్ కమిటీ సభ్యురాలిగా సత్తుపల్లి ఎమ్మెల్యే

సత్తుపల్లి ఆగస్టు26 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో కీలకమైన పాత్ర పోషిస్తూ, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద ను ప్రభుత్వం, పిసిసి అధిష్టానం గుర్తించి మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ప్రభుత్వం నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేయడంతో మంగళవారం అసెంబ్లీలో బాధ్యతలు స్వీకరించారు. చైర్ పర్సన్ గా నారాయణ పేట శాసన సభ్యులు చిట్టెం పర్ణికా రెడ్డి నియమితులు కాగా కమిటీ సభ్యులుగా పలువురు శాసనసభ్యులను ప్రభుత్వంనియమించింది.ఈ నేపథ్యంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శాసనసభలో మంగళవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు లా సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. సత్తుపల్లి ఎమ్మెల్యేగా, పిసిసి జనరల్ సెక్రెటరీగా, దిశా కమిటీ సభ్యురాలిగా , పిసిసి డాక్టర్స్ కమిటీ మెంబర్ గా, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యురాలిగా, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడి నియామకం కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యేకు తాజాగా మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమం,దివ్యాంగులు, వయోవృద్ధుల అభివృద్ధి శాఖ రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మంథని వార్త



స్వామివారిని దర్శించుకున్న ఏపీపి

రామగిరి ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన శ్రీఆది వరాహస్వామిని మంథని కోర్టు ఏపీపీ మంథని కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్థ కుమార్ హాసిని దంపతులు బుధవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా వారికి పండితులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతారెడ్డి, ఎస్ ఐ కొట్టే ప్రసాద్ , డైరెక్టర్లు తీగల రాజయ్య, పిల్లి రాజు, బూస శ్రీనివాస్ గౌడ్,పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు

ముత్తారం, ప్రభాతవార్త:



మంథని గంగపూరిలోని ఆర్ ఆర్ గార్డెన్‌లో ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన దాసరి కావతి చంద్రమోళి గౌడ్ కుమార్తె సాహితి సతీష్ గౌడ్ వివాహ వేడుకలు బుధవారం జరిగాయి. ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

స్వామివారికి సేవలు చేయడం హర్షనీయం

రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబు

రామగిరి ప్రభాతవార్త:



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి వద్ద సేవలు చేయడం హర్షనీయమని రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా శ్రీ ఆదివారా స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి సేవల చేసిన వారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మెమొంటోల్లను శీను బాబు చేతుల మీదుగా బుధవారం అందజేశారు. శాలువాతో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ ఈవో కాంత రెడ్డి, ఎస్సై కొట్టే ప్రసాద్,డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, పిల్లి రాజు, బూస శ్రీనివాస్ గౌడ్, చాట్ల రాయమల్లు, గాజుల శ్రీనివాస్, బొజ్జ సతీష్, తిమ్మరాజు గిరిజ లావణ్య సంతోష్, తాళ్ల భాగ్యలక్ష్మి నారాయణ, అనవేన శ్యామల సదయ్య, మల్యాల మల్లేష్, కుందారపు శంకర్, కొంతం శ్రీనివాస్, కల్వల సంతు, మల్యాల మల్లేష్, దండే ప్రదీప్, కీర్తి నర్సింగ్, బొజ్జ చంద్రయ్య, మల్యాల శీను, మెరుగు దుర్గయ్య, మనీషా, దుర్గమ్మ, నిర్మల తదితరులను ఘనంగా సన్మానించారు.

బోయిని పల్లి మండల కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం

పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచనల మేరకు నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల ఉపాధ్యక్షులుగా గుడి శ్రీనివాస్ రెడ్డి, చంద్రగిరి ప్రేమ్, జనరల్ సెక్రటరీ గా నిమ్మ భరత్ రెడ్డి, కత్తెర పాక శ్రీనివాస్, సనా సత్యం, సార్ల వసంత సెక్రటరీ లు గా 6 గురు అదేవిధంగా ఎక్స్ట్యూటివ్ మెంబర్స్ గా 9 మంది ని మొత్తం 21 మంది మండల్ కమిటీ సభ్యులు నియమించారు. ఈ నూతన కమిటీకి సంబంధించిన నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సువీన్ యాదవ్‌కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మండల స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన కార్యకర్తల వ్యవస్థను ఏర్పాటు చేసి పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు.నూతన కమిటీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీకి మరింత పేరు తీసుకొచ్చేలా కృషి చేస్తామని మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విలాసాగర్ లో వన మహోత్సవ కార్యక్రమం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



విలాసాగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఎనుగుల కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి మన చుట్టూ ఉన్న ప్రకృతి పర్యావరణాన్ని రక్షించాలని, అదేవిధంగా చెట్లు ఉంటేనే మానవ మనుగడకు దోహద పడుతాయని, చెట్లు మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే దాకా మనకు తోడుగా ,నీడగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పోత్తూరి శైలజ,రాజు , వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ, జోగు శంకర్, పైండ్ల అనిల్, దయ్యాల రేణుక, గోల్కొండ సూరి,బూరపూర్ణిమ, పోలే శేఖర్ గార్లు, గ్రామ కార్యదర్శి శేఖర్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, గ్రామ ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా కన్నం సుదర్శన్ నియామకం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని అనంతపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు కన్నం సుదర్శన్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు నియామక ఉత్తర్వులు జారీ చేయగా బుధవారం రోజు నియామక పత్రాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా అందుకున్నారు. ఆయన నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి కృషి చేసిన యువజన కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ , రాష్ట్ర నాయకత్వానికి మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తడ గొండ లో ఘనంగా వన మహోత్సవం

మొక్కలు నాటిన సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని తడ గొండ గ్రామంలో సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెట్లను ప్రతి ఒక్కరూ పెంచాలని తద్వారా భవిష్యత్తులో పర్యావరణం మార్పుతో భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని దీనిని ప్రతి ఒక్కరు విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గా మోకిడి మారుతి నియామకం

సహకరించిన స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ,

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కౌడగాని వెంకటేష్ కి కృతజ్ఞతలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన మోకిడి మారుతి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గా ఎన్నికయ్యారు, ఈ సందర్భం గా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు,ఈ సందర్భంగా మోకిడి మారుతి మాట్లాడుతూ,తనకు ఈ అవకాశం కల్పించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం గారికి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ గారికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగుల అనిల్ గారికి బోయినపల్లి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ వినోద్ రెడ్డి కి సహకరించిన మండల నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని మారుతి తెలిపారు,ఆయన ఎన్నికపై పలువురు కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ధర్మపురి వార్త

మృతురాలి కుటుంబానికి సాయం అందించిన మంత్రి

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన అవునూరి లావణ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, మృతురాలి కుటుంబానికి రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పక్షాన రూ.10 వేలు సాయం అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులను రెండు రోజుల క్రితం మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించగా,బుధవారం తన వంతు సాయంగా రూ.10 వేలు పంపించారు. వాటిని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల లక్ష్మణ్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చుక్క రామస్వామి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన చుక్క రామస్వామి నియామకమయ్యారు.ఈ మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా చుక్క రామస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించి న కాంగ్రెస్ అధినాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఏనుగుల ప్రశాంత్ కుమార్ నియామకం

సహకరించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కౌడగాని వెంకటేష్ కి కృతజ్ఞతలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త ..



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన ఏనుగుల ప్రశాంత్ కుమార్ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఏనుగుల ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం గారికి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ప్రశాంత్ కుమార్ తెలిపారు,ఆయన ఎన్నికపై పలువురు కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రేమ, దయ, కరుణ, సోదరభావమే ప్రవక్త మహమ్మద్ బోధనలు

•జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా , పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

•మిలాద్‌ఉన్‌నబీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.. సీపీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే పవిత్రమైన మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన మిలాద్‌ఉన్‌నబీ ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని తెలిపారు. ఆయన అందించిన సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. హజ్రత్ మహమ్మద్ ప్రవక్త జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొందుతూ పరస్పర సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. మతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో మెలగాలని, శాంతి, ఐక్యతను కాపాడుతూ దేశ అభివృద్ధి, పురోగతి కోసం ప్రతి ఒక్కరూ తమ



వంతు కృషి చేయాలని కోరారు. సమాజంలో ప్రేమ, కరుణ, సహనం, మానవతా విలువలను మరింతగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మిలాద్‌ఉన్‌నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వారు కోరారు.

ప్రజాపాలన.. అస్తవ్యస్తం!

కనగర్తిలో గాడి తప్పిన పాలన

పేరుకుపోయిన చెత్త చెదారం

కంపు కొడుతున్న కాలనీలు

డెంగ్యూ కేసు నమోదు

భయాందోళనలో ప్రజలు



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ప్రజా పాలన గాడి తప్పుతోంది. కనీస సౌకర్యాలుప్రజలకు కల్పించాల్సిన పాలకులు, అధికారులు పట్టించు కోకపోవడంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. పారిశుద్ధం, మురికి కాలువల శుభ్రత, మురుగు నీరు అంతా రోడ్డుపై కి రావడంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కనగర్తి గ్రామంలో రోజులు గడుస్తున్నప్పటికీ పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించకపోవడం, పేరుకుపోయిన మురుగునీటితో కాలనీలు కంపు కంప కొడుతున్న పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో చిన్న పార్టీ వర్షానికి ల మధ్యల నీళ్ల నీరు నిలవడంతో దోమలకు నిలయంగా మారుతున్నాయి. ప్రతి వారం రోజులకు ఒకసారి దోమల ఎద్దడి తీర్చేందుకు ఫాగింగ్ చేయాల్సి ఉండగా, ఆ దిశగా అధికారులు పాలకులు చర్యలు తీసుకుని లేరు గ్రామపంచాయతీలో మూలకు పడినప్పటికీ పట్టించుకునే వారే కరువయ్యారు. రోడ్ల మీదికి మురికి నీరు వచ్చి చేరినప్పటికీ వాటిని తొలగించేందుకు పారిశుద్ధ కార్మికులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క జ్వరాలు డెంగి వాదులతో బాధపడుతున్న కాలువల శుభ్రం మురుగునీటి నిల్వలను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో చేరాల బారిన పడకుండా పారిశుద్ధ లోపం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రోజులకు ఒకసారి దోమల ఎద్దడి తీర్చేందుకు ఫాగింగ్ చేయాల్సి ఉండగా, ఆ దిశగా అధికారులు పాలకులు చర్యలు తీసుకుని లేరు గ్రామపంచాయతీలో మూలకు పడినప్పటికీ పట్టించుకునే వారే కరువయ్యారు. రోడ్ల మీదికి మురికి నీరు వచ్చి చేరినప్పటికీ వాటిని తొలగించేందుకు పారిశుద్ధ కార్మికులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క జ్వరాలు డెంగి వాదులతో బాధపడుతున్న కాలువల శుభ్రం మురుగునీటి నిల్వలను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో చేరాల బారిన పడకుండా పారిశుద్ధ లోపం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన ఓ విద్యార్థికి డెంగ్యూ పాజిటివ్ రావడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో చిన్న పార్టీ వర్షానికి ల మధ్యల నీళ్ల నీరు నిలవడంతో దోమలకు నిలయంగా మారుతున్నాయి. ప్రతి వారం రోజులకు ఒకసారి దోమల ఎద్దడి తీర్చేందుకు ఫాగింగ్ చేయాల్సి ఉండగా, ఆ దిశగా

రాక్ లోడింగ్‌కు ఇక తక్కువ సమయం

•దామరేజ్ వ్యయాలకూ కళ్లెం

•జీడీకే-I సీఎచ్‌పీలో కొత్త పరికరాల ఏర్పాటు

•సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

•రామగుండం ఏరియా-Iలో ప్రారంభించిన అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి రామగుండం ఏరియా-1 పరిధిలోని జీడీకే-1 బొగ్గు నిర్వహణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎనర్జో ప్లా ఫీడర్లను ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. యాంత్రిక, విద్యుత్ విభాగం జనరల్ మేనేజర్ ఎస్.వి.రామమూర్తితో కలిసి ఆయన పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలో భాగంగా జీడీకే-1 బొగ్గు నిర్వహణ కేంద్రం విభాగాధిపతి పైడేశ్వర్ తొలుత అధికారులు, సిబ్బందికి స్వాగతం పలికారు. కేంద్రంలో కొనసాగుతున్న బొగ్గు రవాణా, లోడింగ్, ఇతర కార్యకలాపాలపై వివరాలను అందించారు. రాక్ లోడింగ్ వేగవంతంకొత్తగా ఏర్పాటు చేసిన ఎనర్జో ప్లా ఫీడర్లతో రాక్ లోడింగ్‌కు పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. దీంతో బొగ్గు రవాణా ప్రక్రియ మరింత వేగవంతం కావడంతో పాటు కార్యకలాపాల సామర్థం పెరుగుతుందని పేర్కొన్నారు. దామరేజ్ చార్జీలకు తగ్గింపుకొత్త పరికరాల వినియోగం వల్ల దామరేజ్ చార్జీలను కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సంస్థకు అదనపు వ్యయాన్ని తగ్గించడంతోపాటు ఉత్పత్తి, రవాణా ప్రక్రియలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఆధునిక సాంకేతిక పరికరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. సద్వినియోగం చేసుకోవాలిసింగరేణిలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతను ఉద్యోగులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. కొత్త పరికరాల పనితీరుపై అవగాహన పెంచుకుని, వాటిని నిర్దేశిత విధానంలో ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకుడు మడ్డి ఎల్లయ్య, సహాయ జనరల్ మేనేజర్ కాశీ విశ్వేశ్వరరావు, రంగు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, పిట్ కార్యదర్శి బండి మల్లేశం, ఇంజినీర్ గడ్డం శ్రీనివాస్, ఓఎస్ వేణు, ఫోర్‌మెన్లు రాజేందర్, శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ సహాయకులు నరేందర్, సతీష్‌కుమార్, ఇతర కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





గ్రామీణ కల్వర్టులతో భయం... భయం

◆శిథిలావస్థకు చేరిన కల్వర్టులు

◆మరమ్మతులకు నోచుకోని వైనం

◆పట్టించుకోని అధికారులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాల మధ్య ఉన్న కల్వర్టులు ప్రమాదకరంగా మారడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వల్లంపట్ల కందికట్కూర్, నర్సక్కపేటగాలిపల్లి, రహీంఖాన్‌పేటఅనంతారం, రహీంఖాన్ ఇల్లంతకుంట, సోమారంపేట, వెంకట్రావుపల్లి తదితర గ్రామాల మధ్య ఉన్న కల్వర్టులు శిథిలావస్థకు చేరుతున్నాయి. కల్వర్టులపై రహదారి దెబ్బతినడంతో పాటు పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. వంతెనలకు రక్షణ గోడలు దెబ్బతినడం, కొన్ని చోట్ల అసలే గోడలు లేక సమస్యలు నెలకొన్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోల్లో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళల్లో ప్రమాదాల ముప్పు మరింత ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలంలో కల్వర్టులపై నుంచి వరదనీరు ప్రవహించే సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. నీటి ప్రవాహాన్ని అంచనా వేయలేక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయ పనుల కోసం రాకపోకలు సాగించే రైతులు ఈ మార్గాలపైనే ఆధారపడుతున్నారు. కల్వర్టుల దుస్థితిపై పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. తాత్కాలికంగా గుంతలు పూడ్చడం లేదా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం కాకుండా, కల్వర్టులను పూర్తిగా పునర్నిర్మించాలని వారు కోరుతున్నారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న కల్వర్టులను గుర్తించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మరమ్మతులు చేపట్టి రక్షణ గోడలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ కోరుతున్నారు. నిరక్ష్యం కొనసాగితే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు

మోతె చెరువులో మొసలి కలకలం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం మోతె చెరువులో మొసలి ప్రత్యక్షమవ్వడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. చెరువు నీటి ఉపరితలంపై మొసలి ఈదుతూ కనిపించడంతో ఆ దృశ్యాన్ని చూసిన కొందరు స్థానికులు వెంటనే పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఇటీవలి భారీ వర్షాలకు వచ్చిన వరద నీటి ప్రవాహంలో కొట్టుకుంటూ ఈ మొసలి చెరువులోకి వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. చెరువులో మొసలి సంచరిస్తుందనే విషయం తెలియడంతో చుట్టుపక్కల నివాసితులు, రైతులు ఆ వైపు వెళ్లేందుకు వణికిపోతున్నారు. ప్రతినిత్యం పశువుల కాపరులు, జాలర్లు, స్థానికులు ఈ చెరువు వద్దకు వస్తుంటారని, మొసలి దాడి చేసే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, తగిన రెస్క్యూ టీమ్‌ను రప్పించి మొసలిని సురక్షితంగా పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకముందే దానిని పట్టుకుని అటవీ ప్రాంతంలో లేదా జనావాసాలకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశంలో వదిలిపెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.